SVASS

## శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి

# వైభవంగా వార్షికోత్సవ వేడుకలు




శ్రీసన్నిధానం సౌజన్యంతో

ప్రత్యేక సంచిక కైంకర్యం:- వొద్దిపర్తి రామచంద్రమూర్తి, డింగరి శ్రీనివాసమూర్తి

# అక్షర కైంకర్యం


ఆచార్యుల సేవ అనునిత్యం చేయాలనే తపనతోనే శ్వాస్ వార్షికోత్సవ సమాహారాన్ని సంచికలా రూపొందించేలా చేసింది. సుమారు 40 సంవత్సరాలు పాత్రికేయ వృత్తిలో ఉన్నా ప్రవృత్తి మాత్రం ఆచార్య నిష్ఠ. పత్రికా రంగంలో పనిచేస్తున్నా శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య ఉభయ వేదాంత ప్రవర్తకాచార్య, శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి కార్యక్రమాలు ఎప్పుడు ఎక్కడ చేస్తున్నా వాటికోసం విలేకరులను పురమాయించడం, వాటిని రాయడం పత్రికలో ప్రచురించడం హాబీగా రిటైర్‌మెంట్‌వరకు చేసాను. అదే ఆలోచనతో ఆ తర్వాత లభించిన పత్రికలో స్వామి వారి సంగతుల సమాహారాన్ని వరుసగా ప్రచురిస్తున్నాను. వీటిని స్వామి వారి ముందు ఉంచిన సందర్భాలు ఉన్నాయి. 2019 మార్చిలో పాదపూజచేస్తున్న సందర్భంలోనే ప్రచురించినవన్నీ ముద్రించి స్వామి వారి ఎదుట నివేదించాను. అంతకుముందు సుమారు 38 సంవత్సరాల (చైత్రశుద్ధ ఏకాదశి - 1983) క్రితం గోధూరులో శ్రీవేంకటేశ్వరస్వామి వారి ప్రతిష్ఠామహోత్సవాలకు స్వామి వారు విచ్చేసినప్పుడు సుమారు వారం రోజులకు పైగా దగ్గరగా ఉన్నాను. అప్పుడే వారంటే ఆరాధన అభిమానం పెరిగింది. అప్పటినుంచే నాచేతిలో ఉన్న కలం వారి వార్తలకు ప్రాధాన్యత ఇచ్చేలా పత్రికా రంగంలో పనిచేయడం ప్రారంభించింది.

శ్వాస్ వార్షికోత్సవాల వార్తలను ఒక సావనీరులా స్వామి వారి ముందు ఉంచాలన్న తాపత్రయం పెరిగింది. ఇందుకోసం మేము ఆన్‌లైన్ ద్వారా విన్న జగదాచార్యులు, జీయరు స్వాముల ప్రవచనామృతానికి అక్షర రూపం ఇవ్వడానికి ప్రయత్నించాము. ఇక్కడ మేము అంటే నా మనో భావాలు పుణికి పుచ్చుకున్న నామేనల్లుడు డింగరి శ్రీనివాసమూర్తి గోధూరులో శ్రీవేంకటేశ్వరస్వామి ప్రతిష్ఠామహోత్సవాల సమయంలో జగదాచార్యులకు ఆకర్షితులు అయ్యారు. భగవత్ భక్తిని, ఆచార్య నిష్ఠను ప్రదర్శించుకోడానికి శ్రీసన్నిధానం పత్రికకు రూపకల్పన చేయడం జరిగింది. తొలి పత్రికను శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయరు స్వామి కరకమలములచే 10 మే 1990లో ఆవిష్కరించడం జరిగింది. "ఇదే నిజమైన సంపద" అంటూ నాడే స్వామి వారు ప్రోత్సహించారు.

ఇలా ఒకే మనోభావాలుకల మేము ఇరువురము ఆచార్య చరణాల చెంత ఈ అక్షర కైంకర్య కుసుమాలను వినమ్రతతో సమర్పించాలని కాంక్షించాము. అప్పటికే ఆన్‌లైన్ యూటూబ్ ద్వారా శ్వాస్ కార్యక్రమాలను వీక్షించి అక్షర రూపం ఇచ్చాము. ముందుగా ఈ విషయాన్ని శ్వాస్ కార్యదర్శి శ్రీమాన్ పీతాంబరం కిశోర్ ఆచార్య గారికి వివరించి అనుమతి కోరాము. మంచి పని అంటూ వారు ప్రోత్సహించారు. అప్పటికే మేము సేకరించి రూపొందించిన చిరు పుస్తకానికి వారు ఇచ్చిన దృశ్య సమాచారం జోడించడంతో మరింత ఆకర్షణగా తయారైంది.

ఆర్తితో, ఆచార్య నిష్ఠతో వినమ్రతతో రూపొందించిన ఈ పుష్పగుచ్ఛాలను శ్రీవారి చరణాల చెంత సమర్పించుకుంటున్నాము.


**ఆచార్యుల దాసాన దాసులు**



వొద్దిపర్తి రామచంద్రమూర్తి

9963895914

డింగరి శ్రీనివాసమూర్తి




# శ్వాస్

## వేడుకల వివరాలు


రామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతాం అభివర్ధతాం 3

వైభవంగా శ్వాస్ వార్షికోత్సవ వేడుకలు 5

గీతా భాష్య వైభవం

ఐశ్వర్యవంతులు ఎవరు? 9

ఆగమ పరిరక్షణే లక్ష్యంగా శ్వాస్ ఏర్పాటు 11

శ్వాస్ ఉత్సాహానికి వర్ధతాం 13

వార్షికోత్సవ ముచ్చట దృశ్య మాలిక 14

ఆచార్యుల ఆవిష్కరణలు 15

ఆచార్యులతో శ్వాస్ కమిటీ సభ్యులు 16

అధ్యక్ష, కార్యదర్శుల నివేదిక 17

శ్వాస్ కమిటీలు 18

ప్రముఖులకు ఆచార్యుల మంగళాశాసనాలు 19

గీతరచయిత యుగంధర్‌స్వామి 22

తొలిఅడుగులో శ్వాస్ ప్రగతి 23

# "రామానుజార్య దివ్యాజ్ఞా! వర్ధతాం అభివర్ధతాం!!"

శ్వాస్ సభ్యుల హృదయంలోకి, సమాజంలో సందేహాలను లేవనెత్తే వారికి సూటిగా జవాబుచెప్పేలా అపర రామానుజులు శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు తమ అనుగ్రహ భాషణంలో "రామానుజార్య దివ్యజ్ఞా వర్ధతాం అభివర్ధతాం" అంటే ఏమిటో తెలియ జెప్పారు. శ్రీవైష్ణవులు ముఖ్యంగా ఈ విషయం తెలుసుకుని మసులుకోవాలని, అదేవిధంగా పాలకులు నడుచుకునేలా మనం తెలియజెప్పాలని వారు పరోక్షంగా ఉద్బోధించారు. వాస్తవానికి వస్తే శ్రీవైష్ణవులందరూ ప్రతిరోజు "రామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతాం అభివర్ధతాం" అని అనుకోడం సర్వసాధారణం అయితే ఇందులోని అర్థం పరమార్థం తెలియజెప్పి నేటి తరం యువతను సంప్రదాయ బాటలోకి నడిపించడానికి అందరినీ సంఘటిత పరచడానికి ఒక వేదిక కావాలి, అంటూ హృదయాలను కదిలించేలా ప్రవచనం సాగింది. శ్వాస్ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు జరిగిన కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారు మంగళాశాసనములు చేసినటువంటి వివరాలు వారి మాటల్లో యథాతథంగా మీ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాము.



శ్రీ రామానుజుల వారి ఆజ్ఞగా ఎన్నో కార్యక్రమాలలో ఒక ప్రధాన ఆజ్ఞగా చేస్తున్న సేవలో భాగంగా ఏర్పడింది శ్రీ వైష్ణవ ఆగమ సాంప్రదాయ సేవాసమితి (శ్వాస్) అని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారు రెండవ రోజు శ్వాస్ ప్రథమ వార్షికోత్సవంలో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఉద్ఘాటించారు. శ్వాసను (శ్రీ వైష్ణవ ఆగమ సాంప్రదాయ సేవాసమితి) పేరుతో యువకులు అందరూ కలిసి సంప్రదాయాన్ని, ధర్మాన్ని, ఆలయాలన్నీ మనం కాపాడుకోవాలి అని. దాని కొరకు మనమందరం కలిసి ఏదైనా చేయాలి అనే సంకల్పంతో ఒక సంస్థను ప్రారంభించి దానికి శ్వాస్ అనే పేరుతో ఏర్పాటు చేసి వార్షికోత్సవ ఉపయుక్తంగా ఏదైనా మంచి కార్యక్రమం ఒకటి చేద్దాం అని, అందులో కొంతమంది పెద్దలను పిలిచి వారి ద్వారా మంచి విషయాలు మనం తెలుసుకోవడానికి, అందరికీ తెలపడానికి ఇందులో ఉభయ వేదాంత సభలు ఏర్పాటు చేయడం జరిగింది అని శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య ఉభయ వేదాంత ప్రవర్తకాచార్య, శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు తమ ప్రవచనంలో పేర్కొన్నారు.

శ్రీమాన్ డాక్టర్ రంగరామానుజ స్వామివారి మార్గదర్శనంతో సంస్కృత భాషామయంగా ఉండే గ్రంధాల నుండి కొన్ని, ద్రావిడ వేద గ్రంథాల నుండి కొన్ని ప్రవచనాలు ఏర్పాటు చేయడం జరిగింది అని వారు ఈ సందర్భంగా ఉటంకించారు. రెండు ప్రవచనాలు ఉదయం, రెండు ప్రవచనాలు సాయంత్రం ఏర్పాటు చేయడం జరిగింది అని, వినేవారికి సక్రమంగా అర్థం కావడానికి, సరళంగా ఉండే విధంగా ఈ కార్యక్రమంలో ప్రవచనాలను ఏర్పాటు చేయడం జరిగింది అని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారు రెండవ రోజు శ్వాస్ ప్రథమ వార్షికోత్సవం లో భాగంగా జరిగిన కార్యక్రమంలో మంగళాశాసనములు చేశారు.

శ్రీశ్రీశ్రీ చిన్న జియ్యర్ స్వామి వారు అనుగ్రహించిన ప్రసంగపాఠం వివరాలు వారి మాటలలో యథాతథంగా మీ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాను. వారి ప్రసంగం శ్రవణానందకరంగా సాగిన ప్రవచనం ఇలా ఉంది.

శ్రీ వైష్ణవ ఆగమ సాంప్రదాయ సేవాసమితి ( శ్వాస్) ఇలా ఉభయ వేదాంత సభలు ఏర్పాటు చేయడం చాలా సంతోషం. దీనికి కొంత మంది పెద్దలను ఆహ్వానించారు ఎవరైనా ఆహ్వానించిన వారు రాకుంటే ప్రత్యామ్నాయం కూడా ఏర్పాటు చేశారు. అలా ఏర్పాటు చేసే దాంట్లో రెండో రోజు రెండో భాగంలో ప్రత్యామ్నాయంగా మమ్మల్ని రమ్మన్నారు అని వారు చలోక్తి విసిరారు.

ధర్మాలు అని, ఆలయాలు అని, సాంప్రదాయాలు అని ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నప్పుడు. ఆలయాలకు సాంప్రదాయాలకు ప్రాణం పోసినటువంటి మహనీయులు చేసినటువంటి వాటిని స్మరించుకోవాలి. వారి స్మరణతో ఈ కార్యక్రమం చేసుకోవాలి. ఆలయాలకు, ధర్మానికి, సంప్రదాయానికి ప్రాణం పోసిన మహనీయులు భగవద్రామానుజుల వారు. ఆలయాలు ప్రతి యుగంలో ఉన్నాయి. శ్రీరామచంద్రుడు కూడా ఆలయానికి వెళ్లి పూజలు చేసేవారు. రామ పట్టాభిషేకానికి తండ్రి గారు ముహూర్తం పెట్టినప్పుడు ఆ సమయంలో ఊళ్ళో వాళ్ళ కూడా వాళ్ళ వాళ్ళ చిన్న చిన్న మందిరాల్లో పూజలు చేసుకున్నారు అని మనకు రామాయణం చెబుతోంది. అంటే ఆ కాలంలో ఆలయాలు ఉన్నాయి. కృష్ణావతారంలో కూడా ఆలయాలు ఉన్నాయి. కృష్ణుడు మంచిగా ఆరోగ్యంగా ఉండాలి. ఆ వెన్న దొంగకు ఎవరి దిష్టి పడకూడదు. ఆయన చేసినటువంటి చిలిపి పనులు, చిలిపి చేష్టలు కూడా అందరికీ మంచివిగా







కనిపించాలి. ఆపద ఉండకూడదు అనే కోరికతో అక్కడ ఉండే ఆయతనంలో అంటే వేల్పుల దగ్గర మొక్కుకొనేవారు అని భాగవతం తెలియజేస్తుంది. శ్రీకృష్ణుడు కూడా "వేలుపులటె నాకంటెను" అని ఇతర వేల్పుల ఆరాధించకండి నేను సహించను అని చెప్పాడు.

రెండువేల సంవత్సరాల క్రితం వాళ్లు ఆలయాలు చేపట్టారు, వీళ్ళు చేశారు, అనేది అవగాహన లేని వాళ్ళు మాట్లాడేది మాత్రమే. కలియుగం ప్రారంభమైన తర్వాత అంటే సుమారు ఐదు వేల సంవత్సరాలకు పూర్వం నుండి ఆలయాలు ఉన్నాయి అని మనకు వెంకటాచల క్షేత్ర వైభవం తెలుపుతుంది. సాక్షాత్తు శ్రీనివాసుడే తన మామగారి తమ్ముడు అయిన తొండమాన్ చక్రవర్తికి తను ధరించే శంఖచక్రాలు ఇచ్చిన తరువాత అది కొంత మంది ప్రాణాలు తీసింది. దానికి శ్రీనివాసులుకి కోపం వచ్చింది. నిరాశా, నిస్పృహ ఏర్పడింది. భగవద్గీతలో చెప్పినట్లు నేను మనిషిని కదా అని మీతోకలిసి ఉందామని వస్తే మీరిలానా అని కోపానికి వచ్చినట్టుగా, తన కోపాన్ని ప్రదర్శిస్తూ ఇలా అయితే మీ దగ్గరకు రావటం కలిసి తిరగడం ఒక రకమైన చులకన భావానికి దారితీస్తుంది కనుక ఇకపైన నేను తిరిగే రూపంలో కాకుండా నాకు ఏర్పరిచిన గృహంలోనే చెరగని అర్చామూర్తి గానే ఉండిపోతా, కానీ అన్ని గమనిస్తూ ఉంటా అని చెప్పి తాను అర్చామూర్తిగా మారాడు. ఈ వేళ మనం చూసేటటువంటి ఆలయంలోని మూర్తి ఆయనే అలా రూపుదిద్దుకున్నాడు, అని మన పురాణాలు చెబుతున్నాయి.

అనంతాళ్వార్లు కూడా దాన్ని ధృవపరిచారు. అప్పటికి ఆలయాలు ఉన్నాయి. కానీ ఆలయాల్లో జరిగే విధానాలు, క్రమాలు కూడా సరైన పద్ధతిలో లేవు. భగవత్ రామానుజాచార్య కాలానికి నామమాత్ర అవశిష్టాలే ఉన్నాయి. రామానుజుల కాలం నుంచి వైష్ణవ సాంప్రదాయులందరికీ రోజుకు ఒక్కసారైనా తీర్థం తీసుకునే అలవాటు ఉంటుంది. తీసుకునే సమయంలో "సర్వ దేశ దశాకాలే ష్వవ్యాహత పరాక్రమ రామానుజార్య దివ్యాజ్ఞా వర్ధతాం అభివర్ధతాం" అని అందరు కూడా అంటూ ఉంటారు. రామానుజులవారు చెప్పినది ఏక వాక్యంగా చెప్పినటువంటిది. రామానుజార్య దివ్యా ఆజ్ఞ ఏమిటి? అది ఏమిటి? అని స్పష్టం చేసింది వెంకటాచల ఇతిహాసం. ఇంకా కొన్నింటి గురించి చెబుతూ రామానుజుల వారిది ఆజ్ఞ అని కూడా అన్నారు.

రామానుజుల వారికి 102 సంవత్సరాల వయస్సు ఉండేటప్పుడు తిరుమల క్షేత్రానికి నాలుగవసారి చివరిసారిగా వేంచేశారు. అక్కడ నుండి వెళ్తూ అక్కడ ఉండే యాదవరాజు మరియు పుష్ప కైంకర్యం చేసే అనంతాళ్వారులు ఇద్దరినీ పిలిచి మాట్లాడి నటువంటి ఒక సందర్భంలో 'కలియుగం ఆరంభంలో ఇన్ని సంవత్సరాలు గడిచాయి, నాకు 102 ఏళ్లు, అనంతాళ్వారు! నీకు 66 సంవత్సరాలు.

శ్రీశైల పూర్ణుడు... (వారినే పెరియ తిరుమల నంబి అంటారు) వారు అప్పటికే పరమపదము వేంచేశారు. వారు లేరు, కాలం ఎలా ఉంటుందో తెలియదు. రాబోయే కాలం ఇంతకంటే గడ్డుకాలమే. ఇక్కడ వ్యవస్థలో నిన్ను అమలుదారుగా ఏర్పాటు చేశాం కదా. ఇప్పుడు నీకు ఒక ఆజ్ఞ ఇస్తున్నాం. మహాభారత యుద్ధానికి వెళ్లేటప్పుడు, వచ్చే వరకు ఏమి చేయాలి అని... ఊర్లో అంటే, కృష్ణుడు ఒక ఆజ్ఞ ఇచ్చాడు. అదే ఆజ్ఞ ఇవాళ నేను మీకు ఇస్తున్నాను. జాగ్రత్తగా గమనించు అని చెప్పారు. ద్వారకలో కృష్ణుడు చెప్పినట్లు యుద్ధసమయంలో ఎవరిని ఊర్లోకి రానివ్వాలి, ఎవరిని రానివ్వకూడదు అంటే...

**చక్రాంకితాః ప్రవేశితవ్యః యావదాగమనం మమ**

**నానుగ్రాంకితాః ప్రవేశితవ్యః యావదాగమనం మమ**

ఎవరికైతే భుజాలకు శంకు చక్రాంకితాలు ఉంటాయో అలాంటి వారిని నిస్సందేహంగా లోపలికి పంపించ వచ్చును. ఎలాంటి ప్రమాదం ఉండదు. అది లేని వారిని ఎవరిని ఊర్లోకి రానివ్వద్దు. నేను వచ్చే వరకూ ఎవరికీ అనుమతి ఇవ్వవద్దు అని చెప్పినట్లు, ఇప్పుడు మీకు ఇదే మాట చెబుతున్నాను అని ఆదేశించారు రామానుజులవారు.

ఇది శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం. ఈయన సాక్షాత్తు విష్ణుమూర్తి. ఈయన నియమం చక్రాంకనం కనుక ఈయనకు సేవ చేయగలిగినటువంటి వ్యక్తులు నూరు శాతం విశ్వాసము ఉన్నవాళ్లే చేయ గలుగుతారు. వారు తప్పనిసరిగా చక్రాంకితులు అవుతారు. ఇది విష్ణువు ఆలయం కనుక చక్రాంకితులే ఉండితీరాలి.

ఆరాధన చేసేటటువంటి ప్రధాన అర్చకులు దగ్గర నుండి క్రింద ద్వారం దగ్గర కాపలా ఉండేటువంటి ద్వారపాలకుల వరకు అందరు కూడా, సేవ చేయాలి అనుకునే వారెవరైనా స్వామి నియమం ప్రకారం ఉండాలి కనుక చక్రాంకితాలు కలిగి ఉండాలి. వారు మాత్రమే స్వామికి సేవచేయాలి. మిగతా వారు రాకూడదని కాదు. మిగతా వాళ్లు రావచ్చు, దర్శనం చేసుకోవచ్చు, ప్రసాదం తీసుకోవచ్చు, వెళ్ళవచ్చు. కానీ బాధ్యత తీసుకునేవాళ్ళు మాత్రం చక్రాంకితాలు కాని వారికి ఇవ్వడానికి వీలు లేదు సుమా. ఈ మాట భగవద్రామానుజుల వారి మాట దివ్య ఆజ్ఞ. ఇది "సాహిలోక హితైషిణి" లోకాలన్నిటికి హితాన్ని కలిగించేది.

ఏ ఆలయానికి ఏ దీక్ష కలిగిన వ్యక్తులు ఉండాలో ఆయా ధర్మంలో దీక్ష తీసుకున్న వ్యక్తులకు మాత్రమే సేవకులుగా నియుక్తులు కావాలి. ఏ నియమాలు పాటిస్తున్నారు అన్నది ప్రశ్న కాదు. కానీ ఆలయాల్లో వారి వారి నియమాలు పాటించాలి అని ఆగమం చెబుతోంది. నియమాలు పాటింపచేయవలసిన అవసరం నీకు ఉంది యాదవరాజా! అని భగవద్రామానుజుల వారు చెప్పారు.

ఏ సాంప్రదాయ ఆలయాలైనా వారి వారి సంప్రదాయాలు పాటించాలి. సుశిక్షితులైన వారినే నియమించాలి అని చెప్పడం వల్ల రామానుజుల వారి ఆజ్ఞ లోకహితైషిణి అయింది. వైష్ణవాలయాల్లో అనంతాళ్వార్లని మిగిలిన ఆలయాలకు యాదవ రాజును చూడమని చెప్పారు. అందుకే సాంప్రదాయ పరంగా ఆలయాలు జీవించాయి. రామానుజుల వారి కాలం తర్వాత కాలంలో కూడా అదే క్రమంలో జీవించాలి.

ఇప్పుడు ఆలయాలను ప్రభుత్వాలు శాసిస్తున్నాయి. కానీ ఆ కాలంలో రాజులను కూడా ఆలయాలు శాసించేవి. మన సమాజ పద్ధతులు చూసి ఇతరులు పాటిస్తున్నారు. అలాంటి పద్ధతులు క్రమబద్ధీకరించిన వారు భగవద్రామానుజులు. రామానుజుల వారి ఆజ్ఞ ఒక్కరి కొరకే చెప్పలేదు. అందుకే అది అందరికీ కూడా హితైషిణి అయింది.

మన కార్యక్రమాల్లో ప్రధానంగా ఏర్పడినటువంటి ఒక ప్రధానమైన వ్యవస్థే శ్రీ వైష్ణవ ఆగమ సాంప్రదాయ సేవాసమితి (శ్వాస్). మనం రామానుజుల వారు చేసినటువంటి సేవలు తెలుసుకుంటే, సేవ చేసేవారు ఇంకా శ్రద్ధగా చేస్తారు. ఇందులో ఉభయ వేదాంత ప్రవచనాలు పెద్దలద్వారా ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం అంటూ మంగళా శాసనం చేశారు.

# శ్వాస్ ప్రథమ వార్షికోత్సవ వైభవం





సంప్రదాయానికి శ్వాసగా, జగదాచార్యుల ఆజ్ఞ ఆచరణగా, పరమాచార్యుల మంగళాశాసనాలతో. ఆవిర్భవించిన శ్వాస్ ప్రథమ వార్షికోత్సవం వైభవంగా జరిగింది, శ్రీరాంనగర్ , ముచ్చింతల్ జీయర్ స్వామి వారి ఆశ్రమంలో అక్టోబర్ 29న శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) ప్రథమ వార్షికోత్సవం వైభవంగా జరిగింది. అపర రామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు, శ్రీశ్రీశ్రీ దేవానాథ రామానుజ జీయర్ స్వామి వారు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.

సభను తొలుత ముగ్గురు జీయ్యర్ స్వాములు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ అహోబిల జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ దేవానాథ జీయర్ స్వామి మరియు శ్రీమాన్ సముద్రాల వేంకట రంగ రామానుజాచార్య స్వామి వారు దీపప్రజ్వలనం చేసి లాంచనంగా ప్రారంభించారు.

కన్నుల పండువగా ఆచార్యుల సన్నిధిలో జరిగిన ఈ సభలకు మహామహోపాధ్యాయ శ్రీ ఉ.వే. శ్రీమాన్ సముద్రాల వేంకట రంగ రామానుజాచార్య స్వామివారు అధ్యక్షులుగా ముందు మాట చెప్పి ప్రారంభించారు. మొదటిరోజు తొలి ప్రవచనం ఆరాయిరప్పడి వైభవం అనే అంశంపై శ్రీఉ.వే. శ్రీమాన్ కృష్ణమాచార్య స్వామివారు (నేపాల్ స్వామి) అనుగ్రహించారు. అనంతరం భద్రాచలం స్థానాచార్యులు శ్రీ ఉ.వే. శ్రీమాన్ కె.ఇ.స్థలశాయి స్వామివారు యజుర్వేదం విష్ణుసూక్త వైభవంపై పవచనం సాయించారు.

విరామ సమయం అనంతరం నరసాపురం వాస్తవ్యులైన శ్రీ ఉ.వే. శ్రీమాన్ వంగల వెంకటాచార్య స్వామివారు భగవద్విషయం కర్తృత్వాదివిచారం - అవతారికాసారం అనే అంశంపై మూడవ ప్రవచనం కొనసాగించారు. అనంతరం నాల్గవ ప్రవచనం శ్రీ ఉ.వే. శ్రీమాన్ సముద్రాల శఠగోపాచార్య స్వామి శ్రీ వేంకటాచలేతిహాసమాలా వైభవం అనే అంశంపై చేసారు. ఉదయం వేళ ప్రసంగాల అనంతరం వక్తలకు సన్మానం చేశారు. అదేవిధంగా సాయంకాలవేళ ప్రవచన గోష్ఠి అనంతరం వక్తలకు సత్కారాలు చేశారు.

రెండవరోజు అక్టోబర్ 30న ఉదయం 10 గంటలకు మొదటి ప్రవచనం శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు శ్రీమద్రామాయణం - భరత వైభవం అనే అంశంపై ప్రసంగించారు. అనంతరం భాగ్యనగరం వాస్తవ్యులు శ్రీ ఉ.వే. శ్రీమాన్ కండ్లకుంట వెంకట నరసింహాచార్య స్వామివారు శ్రీభాష్యం జిజ్ఞాసాధికరణ వైశిష్ట్యంపై ప్రవచించారు. ఉదయంవేళ ప్రవచనంతో ఆకట్టుకున్న ఇరువురికి సత్కారాలు చేశారు. విరామ సమయ తరువాత సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు.



శ్వాస్ సభలో ప్రవచనం అందించిన ఉభయ వేదాంత పండితులు వరుసగా నేపాల్ కృష్ణమాచార్య స్వామి, స్థలశాయి స్వామి, వంగల వేంకటాచార్య స్వామి, సముద్రాల శఠగోపాచార్య స్వామి, కండ్లకుంట్ల వేంకటనర్సింహా చార్య స్వామి, ఆచి పాండురంగాచార్య స్వామి, శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామి,గుదిమళ్ల మురళీ కృష్ణమాచార్య స్వామి



మూడవ ప్రవచనం – అపర రామానుజులు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు గీతా భాష్య వైభవం (రామానుజ భాష్యం ) అనే అంశంపై శ్రీరామానుజులు **శ్వాస్** సభకోసం వచ్చారా అనే విధంగా ప్రవచన శైలితో అమృతవర్షం కురిపించారు.

నాల్గవ ప్రవచనం భాగ్యనగరం చెందిన శ్రీ ఉ.వే. శ్రీమాన్ ఆచి పాండురంగాచార్య స్వామివారు శ్రీవిష్ణుపురాణ వైభవం – శ్రీరామానుజ దర్శనం అనే అంశంపై ప్రవచించారు.

ముఖ్యమైన అంశాలపై ప్రవచనం సాగుతున్నంత సేపు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన **శ్వాస్** సభ్యులు శ్రద్ధగా ఆలకించారు. తమకు తెలియని ఎన్నో అంశాలు తెలుసుకున్నామని ఆనందపడ్డారు. సమావేశానికి తరలి వచ్చిన వారిలో మహిళలు కూడా ఉన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల వారేకాకుండా విదేశాలలోని వారు తిలకించడానికి ప్రత్యేకంగా యూట్యూబ్ లైవ్ ఏర్పాటు



చేశారు శ్వాస్ సభ్యులు. నగరానికి చెందిన వారు తిలకించడానికి యూట్యూబ్ చానల్‌లో అందరూ కార్యక్రమాలను వీక్షించే అవకాశాన్ని శ్రీ వైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) కల్పించింది. ఈ సందర్భంగా ప్రతిరోజు మధ్యాహ్నం విరామసమయంలో సాంస్కృతిక కార్యక్రమం సాగింది. వివిధ ప్రాంతాలకు చెందిన వారు తమ ప్రదర్శన చేయడం ప్రత్యేక ఆకర్షణ.

అక్టోబర్ 31 ఆదివారం ఉదయం 10 గంటలకు మొదటి ప్రవచనం విశాఖపట్టణం వాస్తవ్యులు శ్రీ ఉ.వే. శ్రీమాన్ శ్రీభాష్యం శ్రీనివాసాచార్య స్వామివారు శ్రీమద్భాగవతం బ్రహ్మవిమోచన ఘట్టం అనే అంశంపై ప్రవచించారు. 11.30 గంటలకు రెండవ ప్రవచనంలో భద్రాచలం స్థానాచార్యులు శ్రీ ఉ.వే. శ్రీమాన్ గుదిమెళ్ళ మురళీ కృష్ణమాచార్య స్వామివారు అధర్వవేదం 10 వ కాండం 22 వ ప్రపాఠకంలోని – బ్రహ్మప్రకాశన సూక్తం



– పరమపద నిరూపణ అంశంపై ప్రవచించారు. శాస్త్రీయ ప్రమాణాలను, వేదాంతాలని ప్రస్తుత సమకాలీన పరిస్థితులకి సమన్వయం చేసి చాలా అద్భుతంగా ప్రవచనాలు అందించారు. శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి ( శ్వాస్ ) ప్రథమ వార్షికోత్సవ సభలో యువ పండితులకు, విశిష్ట అతిథులకు సత్కారములు చేశారు.

కార్యక్రమంలో భాగంగా శ్వాస్ వెబ్‌సైట్ ఆవిష్కరించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మూడు రోజుల పాటు జరిగిన కార్యక్రమాలలో ప్రతిరోజు సుమారుగా 300 మంది శ్రీవైష్ణవ సంప్రదాయ పెద్దలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ వేడుకల్లో అధ్యక్షులు మంగళగిరి యాదగిరి స్వామి, ప్రధాన కార్యదర్శి పీతాంబరం వెంకట కిషోర్, సమితి కార్యవర్గ సభ్యులు కందాల వరదాచార్యులు, కోశాధికారి, సౌమిత్రి శ్రీధరాచార్యులు, ఉపాధ్యక్షులు, మంచిర్యాల జిల్లా నుండి గోవర్ధనగిరి నర్సింహాచార్యులు, డింగరి కృష్ణకాంతాచార్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




శ్వాస్ వార్షికోత్సవంలో భాగంగా ఇళయవెల్లి కొమాండూరి పార్థసారథి అయ్యంగార్ మరియు రంగనాథన్ (జిల్లలగూడ) వారిచే గణింపబడిన పంచాంగమును ఆవిష్కరిస్తున్న జీయర్ స్వాములు, జనగామ సిద్ధాంతిగారు మరియు శాస్ కార్యవర్గసభ్యులు

# గీతా భాష్య వైభవం (రామానుజ భాష్యం)

**శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి**

శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య ఉభయ వేదాంత ప్రవర్తకాచార్య, శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు గీతా భాష్య వైభవం (రామానుజ భాష్యం ) అనే అంశంపై ప్రవచనం చేశారు. ఈ ప్రవచన కర్త గోష్ఠికి రాకపోవడం వల్ల స్వామి వారే ప్రవచనం అనుగ్రహించడంవల్ల కూడా ఉభయవేదాంత సభకు విచ్చేన వారికి అదే వరం అయింది. గీతా భాష్య వైభవం (రామానుజ భాష్యం) రామానుజులు చెప్పిన భగవద్గీతలో అంతర్భావం గురించి స్వామి వారి అనుగ్రహ భాషణం సాగుతున్నంత సేపూ సభలో ఆనందం వెల్లివిరిసింది. వారి ద్వారానే ఇంకా మరికొన్ని శ్లోకాలు విశ్లేషణాత్మకంగా ఇలా వినగలిగే అవకాశం కలిగితే ఎంతబాగుండునో ... ... అని శ్రోతలకు అనిపించడంలో అతిశయోక్తిలేదు.



భగవద్గీతకు అంతకుముందు. ఉండే వ్యాఖ్యానాలు చాలా ఉన్నాయి. వాటివల్ల ప్రాథమిక శిక్ష మనకు అందినా శ్రీ రామానుజాచార్యుల గీతాభాష్యం. సరయిన అర్థాన్ని పరమార్థాన్ని మనకందిస్తుంది. అని సునిశితంగా ఎంతో క్లిష్టమైన దానిని సులువుగా పామరులు సైతం అర్థంచేసుకునేలా శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారి ప్రవచన ఝరి గంగా ప్రవాహంలా, అమృత ధారలా సాగింది. మధ్యలో వారు అనుగ్రహించిన, ఉపమానాలు, ఛలోక్తులు వింటున్న సభాసదులు ఒకవైపు ఆసక్తితో మరో వైపు ఆనందంతో తన్మయులయ్యారు. సభకు విచ్చేసిన వారే కాకుండా ఆన్‌లైన్ ద్వారా వీక్షించిన వారిలో సైతం నవ్వులు పువ్వుల్లా వెల్లివిరిసాయి.

---

శ్రీమద్వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్య ఉభయ వేదాంత ప్రవర్తకాచార్య, శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు **శ్వాస్** వేదికపై అనుగ్రహించిన ప్రవచనం అమృతధారలా ఇలా సాగింది.

ఏ సంకల్పంతో శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీత ప్రారంభించాడో, ఏ సంకల్పంతో దానిని ముగించాడో తెల్పుతూ అది అర్జునుని కర్తవ్య బోధకోసం చేసిన ఉపదేశం. నిష్క్రియగా మారాడు అని అనుకున్న అర్జునుడుని కర్తవ్య సుముఖుడిని చేయడం కోసమే!

**"యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః**
**తత్ర శ్రీర్విజయో భూతిః ధ్రువానీతిర్మతిర్మమ"**

అంటూ ఆరు అధ్యాయాలు విన్న తరువాత యుద్ధం చేయను అని ధనుర్బాణములను కిందపడేసిన అర్జునుడు, ఆ తర్వాత కర్తవ్య సుముఖుడుగా మారి ఇప్పుడు నువ్వు ఏం చెబితే అది చేయడానికి సిద్ధం అన్నాడు. నిష్క్రియగా ఉండేటటువంటి అర్జునుడు క్రియావాన్‌గా మారాడు. ఇదే భగవద్గీత సారాంశం. బాధ్యతను విస్మరించిన అర్జునుడు బాధ్యతను గుర్తు చేస్తే తన కర్తవ్యాన్ని పాటించాడు.

అది తను ధర్మ పరిపాలకుడిగా యుద్ధం చేయడం, తప్పుచేసిన వారిని దండించడం. తప్పు చేసిన దుర్యోధనాదులు ఉన్నారు. వారికి సహకరించిన భీష్మ ద్రోణాదుల కూడా ఉన్నారు. వారిని దండించడం తన బాధ్యత. కర్తవ్యబోధ కోసం చేసిన ఉపదేశమే భగవద్గీత. భగవద్గీతపై ఎన్నో రకాలుగా వ్యాఖ్యానాలు చాలామంది రాశారు. సరైన విధానంలో అందరికీ అందించాలనే భగవత్ రామానుజులవారు గీతా భాష్యాన్ని చెప్పడం జరిగింది అని గీతా భాష్య విశేషాలను స్వామివారు అనుగ్రహిస్తూ మరింగంటి స్వామివారు తన ప్రవచనాల్లో చెప్పేవారు అంటూ ఆ కథను స్వామి వారు ఇక్కడ చెప్పడం జరిగింది.

ఒక అన్నగారు మంచిగా శాస్త్రీయంగా చదువుకున్నటువంటి మహా పండితుడు. అతని తమ్ముడు మామూలు కొద్దిజ్ఞానంగల పండితుడు. ఆ తమ్ముడి ప్రవచనాలకు లక్షలాది గా జనం వచ్చేవారు.

ఒకరోజు ప్రవచనాలకు ఆ తమ్ముడు గారు వెళుతూ అన్నగారితో అన్నగారు



మీరు కూడా నేను చెప్పే ప్రవచనానికిరండి అని పిలిచాడు. తమ్ముడు ప్రవచనాన్ని ప్రారంభించిన తర్వాత అక్కడికి అన్న గారు కూడా వచ్చారు. రాగానే పక్కన కూర్చోబెట్టుకుని ప్రవచనాన్ని ప్రారంభించాడు. ప్రవచనం చేస్తున్న తమ్ముడు ఇలా చెబుతున్నాడు.

"రామోలక్ష్మణమబ్రవీత్". రామో అంటే రాముడు, లక్ష్మణ అంటే తమ్ముడైన లక్ష్మణుడు, ఇక "మబ్ర" అర్థం చెబుతూ రామ, లక్ష్మణుల పక్కన సీత వుంటుంది కదా మబ్ర అనగా సీతా అని అంటూ అర్థాన్ని చెబుతున్నాడు తమ్ముడు. వెంటనే పక్కనే ఉన్నటువంటి అన్న మబ్ర అంటే సీత కాదు, అది అబ్రవీత్ అంటూ సర్ది చెప్పబోతుంటే తమ్ముడు ఆగమని చెబుతూ తన ప్రవచనాన్ని కొనసాగించాడు. అలా చెబుతూ పక్కనే ఉన్న "వీ" ఉన్నాడు కదా వీ అంటే ఆంజనేయుడు అంటూ ప్రసంగాన్ని కొనసాగిస్తున్నాడు.అన్న దానికి అడ్డు చెప్పడంతో ఊరుకోమని చెబుతూ, ఆ వీ దీర్ఘంవుంది హనుమంతుడి తోకలాగా అలాగే రామ లక్ష్మణ సీత పక్కన ఆంజనేయులు ఉంటాడు అని చెబుతూ అక్కడ పక్కన "త్" అని కూడా ఉంది కదా అది తోక చివర ఉండే జూలు అంటు ప్రవచనాన్ని కొనసాగిస్తున్నాడు. అది వింటున్న అన్నగారికి కళ్ళ నిండా నీళ్ళు వస్తుండగా అక్కడ నుండి వెళ్ళిపోయాడు.

జనానికి కావలసింది అది. జనం ఏం చెప్పినా వింటారు. అందుకే ఇలాంటి మాటలు సాగుతున్నాయి. చెప్పే వారి ఆటలు సాగుతున్నాయి. జనం అమాయకులు అంటూ చమత్కారంగా వివరించారు.

భగవద్గీత కృష్ణుడు అర్జునుడికి కర్తవ్య బోధ చేయడం కోసం చేసిన ఉపదేశం. ఈ కర్తవ్య బోధ అర్జునుడికి కాదు ప్రతి మనిషికి అవసరమే. ఇది ఒక సాకుగా మనందరికీ ఉపదేశం చేసాడు శ్రీకృష్ణుడు. భగవద్గీత తాత్పర్యం ఇది. జగమే మాయ, బ్రతికే మాయ అని చెప్పే వాళ్ళు చాలామంది. నిజానికి అలాంటిది భగవద్గీతలో ఉందా అంటే లేదు అనేది సమాధానం. ఇది సబబు కాదు అని చెప్పడం కోసమే భగవద్రామానుజుల వారు గీతా భాష్యాన్ని రచించవలసిన అవసరం ఏర్పడింది. మరి ఉపనిషత్తుల గురించి రాయలేదు. ఎందుకంటే ఇతరులు రాసినటువంటి భాష్యాలు చాలా బాగున్నాయి అని. భగవద్గీత లో చాలా వాఖ్యానాలు ఉన్నాయి. చక్కగా నేర్చుకోవచ్చు. ప్రారంభంలో ఉండే విద్యార్థి నేర్చుకునే విధంగా ఉంటాయి. అవి చెప్పేవారు కొన్ని కొన్ని చోట్ల తప్పుడు మార్గంలో వెళ్లారు. ఏదైనా ఒకటి నేర్చుకునేటప్పుడు నిర్దిష్ట అభిప్రాయం ఉండకుండా నేర్చుకుంటే చెప్పిన వ్యక్తి యొక్క భావం పూర్తిగా అవగతమౌతుంది. రామానుజులవారు భగవద్గీతలో అలా ప్రవేశించలేదు. ఇప్పటికీ ప్రపంచంలో అసూయ లేని వాళ్ళు కొందరు ఉన్నారు. ప్రమాణాన్ని ప్రమాణంగా అంగీకరించే వ్యక్తులు కొందరు ఉన్నారు. కనుక నేను ఈ ప్రయత్నాన్ని చేస్తున్నాను అన్నారు రామానుజులవారు.

భగవద్గీత ప్రారంభం చేస్తూనే శ్రీ కృష్ణుడు తన ఉపదేశాన్ని రెండవ అధ్యాయం పన్నెండవ శ్లోకంలో నుండే ప్రారంభం చేశారు.

**అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే**
**గతాసూనగతాసూంశ్చ నానుశోచన్తి పణ్డితాః**

ఇది రెండవ అధ్యాయం లోని శ్లోకానికి ముందు శ్లోకం.

అష్టాదశాధ్యాయము (18) అధ్యాయం 66వ శ్లోకం "సర్వధర్మాన్ పరిత్యజ్య" ఇది చివరి శ్లోకం, అందుకే దీనికి చరమ శ్లోకం అని పేరు. దీనితో ఉపదేశము పూర్తవుతుంది.

ఇంకా కొన్ని శ్లోకాలు ఉన్నప్పటికీ అవి ఉపదేశంలో అంతర్భాగాలు కావు.

"నువ్వు దేని గురించి దుఖించ అక్కరలేదో దాని గురించి దుఖిస్తున్నావు" అన్నాడు. దీని గురించి పూర్వం చెప్పినవాళ్ళు నువ్వు ద్రోణుడి గురించి, భీష్ముని గురించి ఏడుస్తున్నావు అని, కానీ అర్జునుని యొక్క దుఃఖం వారి గురించి కాదు మరి ఎవరి గురించి?

యుద్ధంలో అందరూ వెళ్లిపోతే, వారంతా అయిపోయాక, ఇక్కడ ఎవరు ఉండరు. వారికి పిండ ప్రధానం చేసే వారు ఎవరూ ఉండరు.

'లుప్త పిండోదక క్రియాః పిండ ప్రదానాలు చేసేవారులేక క్రిందపడి పోతారు. కనుక ఉన్న వాళ్ల గురించి కాదు పోయిన వాళ్ల గురించి దుఃఖిస్తూ తప్పుచేసిన వాడిని అవుతున్నాను అని బాధపడ్డాడు. ఇది అర్జునుడు దుఃఖానికి కారణం. గతాసూన్ అంటే చనిపోయిన వారు అగతాసూన్ అంటే. ప్రాణాలు పోని వారు అని పోయిన వారి గురించి ఉన్నవారి గురించి ఎవరూ ఏడవరు అని కొందరు వ్యాఖ్యానించారు. కాని రామానుజుల వారు గతాసువులు, అగతాసువులు అనే పదాలకు శరీరాలు ఆత్మలు అని అర్థం చెబుతూ అలా ఎందుకు చెప్పాలో స్పష్టం చేశారు. కృష్ణుడి చెప్పేది దాని అంతరార్థం ఆత్మల గురించి, శరీరం గురించి ఇందులో మాట్లాడాడు. శరీర ధర్మాలు ఇలా ఉంటాయి, ఆత్మ ధర్మాలు ఇలా ఉంటాయి అని ఉదాహరణలు చూపిస్తూ ఉపదేశించాడు కృష్ణపరమాత్మ.

"ఎందులోంచి అసువులు ఏంచేసినా ఉండవో అవి గతాసూన్ లు." మనం ఏం చేసినా ఆపలేము. ఇక ఆత్మలకు ప్రాణం పోవడం అనేది ఉండదు అదే అగతాసూన్. శరీరం గురించి, ఆత్మల గురించి ఏడుస్తావ్ అర్జునా తెలివి ఉంటే దుఃఖించ అక్కరలేదు అంటూ అందులో 17 శ్లోకాలు చెప్పాడు కృష్ణపరమాత్మ.

"తథా దేహాంతర ప్రాప్తిః ర్ధీరస్తత్ర న ముహ్యతి." అని ఒక శరీరంలోనుండి ఒక శరీరం లోకి ఆత్మలు ప్రవేశిస్తాయి అని జీవునికి పదమూడు లక్షణాలు ఉంటాయి ఆత్మలు ఉంటేనే తప్ప శరీరాలు పనిచేయవు. ఆత్మ బయటకు వస్తే శరీరం పని చేయదు. శరీరాన్ని వదిలి నప్పటికీ ఆత్మలు నశించవు.

అది ఇంకో శరీరం లోకి వెళుతుంది. నిన్న ఎందులో ఉన్నారో తెలియదు. రేపు ఎందులోకి వెళతారో తెలియదు. ఆత్మకుండే ప్రాణం అనేది పోవడం అనేది లేదు. గతసూన్, అగతాసూన్ గురించి గీతాభాష్యంలో శ్రీభగవత్ రామానుజులు చెప్పినటువంటిది అర్థ విశేషం ఇది ఒక గొప్పనైపుణ్యం శ్రీభగవత్ రామానుజుల గీతాభాష్యంలో చెప్పినటువంటి ప్రత్యేక అంశాలను శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి వారు ప్రవచించారు. ★

# ఐశ్వర్యవంతులు ఎవరు?!

## శ్రీమద్రామాయణం - భరత వైభవం

### శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి ప్రవచనం

భగవత్ సేవ చేసేవారే ఐశ్వర్యవంతుడు తప్ప ఆభరణాలు ఉండేవారు కారు, ధనికులు కాదు. నిజమైన ఐశ్వర్యవంతుడు ఎవరు అంటే నిరంతరం నారాయణ స్మరణ చేసే వారే సంపన్నులు. భగవంతుని స్మరణ లేని కాలమే మనకు విపత్తులు ఇచ్చేది. అందువల్ల లక్ష్మణస్వామి గొప్ప సంపన్నుడు. ఆలయాలు కాపాడుకోవాలి, దేవుడిని కాపాడుకొంటేనే సంపన్నుడు అవుతాడు. మన సంపద వీటి కొరకు ఉపయోగించినప్పుడు వారు నిజమైన సంపన్నులు అవుతారు. శ్రీరాముని యొక్క భక్తుడు భరతుడు. భరించేవాడు కనుక భరతుడు. రాజ్య భారాన్ని భరతుడు మోసాడు. రామ పాదుకల గొప్పతనాన్ని తెలుసుకొని నిత్యం అర్చించాడు. ఈ పాదుకలు సామాన్యమైనవి కావు. రామచంద్రుని వద్దకు వెళ్లి పాదుకలు తీసుకొని వచ్చే సమయంలో భరద్వాజమహర్షికి చూపిస్తూ ఈ పాదుకలు లోకక్షేమాన్ని చేసేవి అని చెప్పి భక్తిని చాటుకున్నాడు. అంటూ సాగిన ప్రవచనామృతం భక్తిరసంలో రంజిపజేసి తన్మయత్వంలో ముంచెత్తారు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు. వారు భరత వైభవం వివరిస్తున్నంత సేపూ శ్రోతలలో ఉత్కంఠత.



పుట్టినప్పుడే అనుకూలమైన నామధేయాలు పెట్టారు వీరికి "రమయతీతి రామః" అందరినీ రక్షించేవాడు ఆనందింప చేసేవాడు రాముడు. "లక్ష్మణో లక్ష్మీ సంపన్నః" ఈయన చాలా ఐశ్వర్యవంతుడు అవుతాడు అని అంటే ఏమిటి ఈయన ఐశ్వర్యం అని పెద్దలు కూరత్తాళ్వార్‌ల వంటి వారు విచారిస్తే, రాముడికి సేవ చేస్తున్నాడు కనక అదే ఈయన ఐశ్వర్యం అని వివరించారు. కనుక ఈయనే ఐశ్వర్యవంతుడు

భగవత్ సేవ చేసేవారే ఐశ్వర్యవంతులు తప్ప ఆభరణాలు ఉండేవారు కారు, ధనికులు కాదు. నిజమైన ఐశ్వర్యవంతుడు ఎవరు అంటే నిరంతరం నారాయణ స్మరణ చేసే వారే సంపన్నులు. భగవంతుని స్మరణ లేని కాలమే మనకు విపత్తులు ఇచ్చేది. అందువల్ల లక్ష్మణస్వామి గొప్ప సంపన్నుడు అవుతాడు అని ఆ పేరు పెట్టారు.

ఆలయాలు కాపాడుకోవాలి, దేవుడిని కాపాడుకొంటేనే సంపన్నుడు అవుతాడు. మన సంపద వీటి కొరకు ఉపయోగించినప్పుడే వారు నిజమైన సంపన్నులు అవుతారు. అని ఊహించి ముందే లక్ష్మణ అని పేరు పెట్టారు వశిష్ఠుడు. మరి భరతా అని ఎందుకు పెట్టారు అంటే "శ్రీ రామభక్త భరితము భరతం"

శ్రీరాముని యొక్క భక్తుడు భరతుడు. భరించేవాడు కనుక భరతుడు. రాజ్య భారాన్ని భరతుడు మోసాడు. మరి రాజ్యం భారం ఎందుకయింది. పరమాత్మపై భక్తి ఉన్న వారికి వేరే వాటిపై ధ్యాస ఉండదు కదా అందుకే రాజ్యం భారమైంది. రాముడిని సోదరుడు గానే చూడలేదు భరతుడు. రాముడు సాక్షాత్తు పరంధాముడే అని భావించాడు. రాముడంటే మిక్కిలి ప్రేమ.

వేదాంత దేశికులు స్తుతించిన భరతుని కి సంబంధించిన" భరతాయనమస్తు తస్మై" అను శ్లోక తాత్పర్యం వివరిస్తూ వేదాంత దేశికులు భరతుని గురించి ఇలా చెప్పారు భరతుడు చాలా గొప్పవాడు రామ పాదుకల గొప్పతనాన్ని తెలుసుకొని నిత్యం అర్చించాడు ఈ పాదుకలు సామాన్యమైనవి కావు.రామ చంద్రుని వద్దకు వెళ్లి పాదుకలు తీసుకొని వచ్చే సమయంలో భరద్వాజ మహర్షికి శ్రీరాముని పాదుకలను చూపిస్తూ, ఈ పాదుకలు లోకానికి క్షేమాన్ని చేసేవి అని చెప్పి భరతుడు తన భక్తిని చాటుకున్నాడు.

భక్తులలో ఉదాహరణ చెప్పాలంటే భరతుడినే చెప్పాలి.






“ప్రథమోదాహరణాయభరతం” అని రామ పాదుకల పై భక్తి కలిగిన వాడు భరతుడు అంటే ఇంకో భరతుడు కూడా ఉన్నాడు జడభరతుడు, నాట్య శాస్త్రంలో ఒక భరతుడు ఉన్నాడు. నాట్యశాస్త్ర భరతుడు గాని జడ భరతుడు కానీ కాదు నిజమైన భక్తునికి ఉదాహరణ శ్రీరాముని సోదరుడు భరతుడే అని చెప్పారు.

భరతుడు మూర్ఛిల్లుతూ ఉంటే శత్రుఘ్నునికి ఏం చేయాలో పాలుపోలేదు. భరతుడు చెబుతున్నాడు ఆ పాదుకలను తన తలపై పెడితే నేను మామూలుగా అవుతాను అని. ఆ పాదాలు ఎప్పుడు నా శిరస్సు ధరిస్తానో అప్పుడు నాకు శాంతి తప్ప మరో విరుగుడు లేదు అన్నాడు.



రాముడికి పట్టాభిషేకం ఏర్పాట్లు జరిగే సమయంలో రాములవారిని అడిగాడట. నీకు ఒక కిరీటం కదా మరి నాకు రెండు కిరీటాలు కావాలి అని అడిగాడట. అది ఏమిటి అంటే పాదుకలు. ఆ రెండు పాదుకలు తప్ప నాకు వేరే ఏమీ అవసరం లేదు అన్నాడు. అదేవిధంగా భగవద్రామానుజులు కూడా రెండు కిరీటాలు కావాలనుకున్నారు. కానీ ఆయన కోరకుండానే ఆ భగవంతుడు ఇచ్చాడు. రామానుజుల వారికి సాక్షాత్తు శ్రీరంగనాథుడు పట్టాభిషేకం చేశాడు. అవి ఏమిటి అంటే నిత్యవిభూతి, లీలా విభూతి నీకు ఇస్తున్నాను ఏలుకో అని వాటికి పట్టాభిషేకం చేశాడు. సాక్షాత్తూ ఆదిశేషుని అంశగా కనుక రామానుజులు అని సంబోధిస్తారు. రామానుజుల వారి కుండే పాండిత్యాన్ని చూసి చాలామంది ఓర్చుకోలేక ఎలాగైనా అవమాన పరచాలని చూశారు. ఒక చెప్పుల మాలను గుమ్మానికి వేలాడదీశారు.

పూర్వకాలంలో గుమ్మాల తలుపులు తీసుకొని రావాలి అంటే చిన్నగా ఉండేవి. కనుక వంగి రావాలి. రామానుజులవారు బయటకు వస్తూ ఉంటే చెప్పుల దండ శిరస్సుకు తగిలింది. అది చూసిన అందరూ వేసుకునే పాదరక్షలు శిరస్సుకు తగిలాయి అని గేలి చేస్తూ ఉంటే, దానికి రామానుజులవారు ఈ విధంగా చెప్పారు.

**కర్మావలంబినః కేచిత్, కేచిత్ జ్ఞానావలంబినః**
**వయంతు హరిభక్తానాం పాదరక్షావలంబినః**

భగవంతుడనే సామ్రాజ్యాన్ని పొందటానికి కొంతమంది కర్మను అవలంబిస్తుంటారు. కొందరు జ్ఞానాన్ని అవలంబిస్తుంటారు. కానీ భగవంతుడిని ప్రసన్నం చేసుకోవడానికి మేము హరి భక్తుల పాదరక్షలను ఆలంబనగా చేసుకుంటాము అని చెప్పారు. చూడండి రామానుజుల వారు ఎంత గొప్ప వారు. వాటిని భూషణంగా స్వీకరించారు అని పాదుకల యొక్క గొప్పతనాన్ని వివరించారు.

‘శ్రీరంగ పృథ్వీశ చరణ త్రాణ శేఖరాః’ అనే శ్లోకం యొక్క భావాన్ని తెలుపుతూ పండితులైన గొప్పవాళ్లు చేసే గొప్ప కార్యం ఏమిటంటే, శ్రీరంగనాథుడు భూమికి రాజు ఆయన పాదుకలను శిరస్సున ధరిస్తూ ఉంటారు వాళ్ళు శ్రీరంగనాథుని పాదుకలు ధరించిన వారికి జయము కలుగు గాక వారి యొక్క పాద రేణువులు ఈ భూమి మొత్తాన్ని కాపాడతాయి. రామానుజులవారి ని ఆరాధించే ఆముదనార్ వారి పాదుకలు శిరస్సున ధరించేవారు అది ఎంత గొప్పదంటే యమదూతలు కూడా దగ్గరికి రారు.

రామానుజులవారు సాక్షాత్తూ ఆదిశేషుని అవతారం. వారి కీర్తన చేసే భక్తుల పాదుకలు శిరస్సున ధరిస్తే వచ్చేది పుణ్యం. ఆ పుణ్యం ఎంత గొప్పదో తెలుసునా రంగనాథుని పాదములు శిరస్సున ధరించేవారి పాదములు శిరస్సు మీద ధరించే వారి పాద రేణువులు భూమినంతటినీ రక్షిస్తాయి. ఆ సేతు హిమాచలం రామ పాదాలను ఆశ్రయించిన వారికి కూడా అంత కీర్తి ఉంటుంది. రక్షణ చేయడానికి భగవంతుడే రాముడై వస్తే ఆయన పాదాలను ఆశ్రయించినారు ఆయన తమ్ముళ్ళు.ఆదిశేషుడు భగవంతునికి అన్నీ తానై సేవలు చేస్తాడు. అదేవిధంగా ఈ శ్రీరాముడికి లక్ష్మణస్వామి అన్నీ సేవలు చేస్తాడట. అడవులకు వెళ్ళాడు. వెంటే వున్నాడు. లక్ష్మణా నువ్వు వెళ్లి అమ్మగారిని, నాన్నగారిని చూసుకో అని రాముడు చెప్తే అప్పుడు లక్ష్మణస్వామి అన్నాడు “సీతను పంపిస్తే నిన్ను వదిలి సీతమ్మ ఎలా ఉండదో, నేను కాసేపు కూడా నిన్ను వదిలి ఉండలేను. క్షణకాలం అయినా నిన్ను వదిలి ఉండలేను” అన్నాడట. మనం చేసే సేవలు స్వీకరించి ఆనందిస్తాడు పరమాత్మ. భగవంతుణ్ణి ఆరాధించడం కంటే భాగవతోత్తములు ఆరాధించడం చాలా విశేషం. రామానుజుల వారికి భరతునికి గురించి పోలిక చెబుతూ, భరత వైభవాన్ని తెలియజేశారు శ్రీశ్రీశ్రీ అహోబిల జీయర్ స్వామి వారు.

# ఆగమ పరిరక్షణే లక్ష్యంగా శ్వాస్ ఏర్పాటు

## శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ప్రసంగం

**రామానుజ సహస్రాబ్ది సమారోహం కార్యక్రమాలలో భాగమే శ్వాస్ కార్యకలపాలు. దిశా నిర్దేశంలో ఆలయ వ్యవస్థపరిరక్షణే ప్రధాన పాత్ర. భగవత్ ఆరాధనకు ఉపయోగపడే పాంచరాత్రం, వైఖానసం రెండు సిద్ధాంతాలలో ఏవైనా వాటి పరిరక్షణే లక్ష్యంగా శ్వాస్‌ను చిన్న జీయర్ స్వామి ఏర్పాటు చేసినట్లు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామివారి ప్రసంగంలో సుస్పష్టం చేశారు. అంతేకాదు శ్వాస్ వార్షికోత్సవంలో సాగుతున్న ఈ ఉభయ వేదాంత సభలు సహస్రాబ్ది కార్యక్రమము జరుగుతున్న సమయంలో నిర్వహిస్తున్నందున "రామానుజ సిద్ధాంత సభ" అంటే బాగుంటుందని సూచించారు. శ్వాస్ ఆశ, ఆశయం ఇదీ అంటునే యువతను వెన్నుతట్టి ముందుకు నడిచేలా శ్రీశ్రీశ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు తన ప్రసంగంతో మరింత ఉత్సాహాన్ని శ్వాస్ సభ్యులలో నింపారు.**



రామానుజ సహస్రాబ్ది సమారోహం కార్యక్రమాలు ప్రారంభించుకున్నాము. రామానుజులు సమతామూర్తి అని లోకానికి స్పష్టం చేయాలని మన జీయర్ స్వామి, రామానుజ సమతామూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని నిర్మాణం చేయడం దాన్ని లోకానికి అర్పణ చేయడం కొంత కాలంగా సాగుతున్న ఈ కార్యక్రమం. రామానుజులవారి సమతా వాదాన్ని, రామానుజులలో ఉండేటువంటి వైదికం, జ్ఞానాన్ని రెండింటిని సమాజంలో సమంగా ప్రవర్తింప చేయాలని శ్రీమత్ ఉభయ వేదాంత ఆచార్య పీఠం అని పెద్ద జీయర్ స్వామి వారు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో పెద్దలు, వారి ఆచార్యుల ద్వారా పొందిన జ్ఞానాన్ని సమాజానికి లోకానికి చక్కగా అందించారు. ఆ తర్వాత వేరువేరు కార్యక్రమాలు ఉండడం వల్ల అవకాశం లేకుండా పోయింది. రామానుజులు వేదాలు, వేదాంతాన్ని కాదు వేద వేదాంతాలకు పరిపాలకుడైన భగవంతుడి యొక్క ఆలయాలు అందులో జరగవలసిన నిత్య, నైవేద్య, బ్రహ్మోత్సవముల రూపంలో ఉండే ఆగమాలను కూడా వారు స్థిరం చేశారు. సమాజానికి ఆలయాల యొక్క అవసరం చెప్పారు. మన చిన్న జీయర్ స్వామి చెప్పినట్లు ఆగమ పరిరక్షణే ఒక లక్ష్యంగా శ్రీ వైష్ణవ ఆగమ సేవాసమితి అనే పేరుతో శ్వాస్ ఏర్పాటు చేసారు. సంప్రదాయ పరిరక్షణ, దానివెనుక ఆచార్య భూమిక ఉండేటటువంటి ఆలయాల పరిరక్షణ, శ్రీ వైష్ణవ ఆలయాలు క్రమంగా సాగే విధానాన్ని నవీన కాలంలో సమాజ హితం కోసం సక్రమంగా సాగాలి అని దానిని ఒక లక్ష్యంగా పెట్టుకుని ఈ సాంప్రదాయ సమితిని ఆరంభించారు.

జీయర్ స్వామి దగ్గర ఆగమం వేదాలని అధ్యయనం చేసినటువంటి నవీన తరం యువతరం మళ్లీ వాళ్లు నడుంకట్టారు. నూట ఎనిమిది ఆలయాలు నిర్మాణం చేసుకున్నాం రాబోయే కాలంలో ట్రస్ట్ పేరు మీద, సమతామూర్తి స్ఫూర్తికేంద్రంగా అవి సంప్రదాయానికి భగవంతుని అనుగ్రహానికి దివ్య క్షేత్రాలుగా సమాజానికి చూపించాలి అనుకున్నాము. ఇప్పటికే అక్కడక్కడ నూతన ఆలయాలు నిర్మాణాలు సాగుతున్నాయి. జరగాల్సిన ప్రక్రియ సక్రమంగా సాగాలి. దానికి ఒక సంస్థ అవసరం అని, నూతన ఆలయాలకు వారి అవసరాన్ని బట్టి సలహాలు అవసరం అవుతాయి. అవి సరైన దిశగా సాగేటట్టుగా సమాజానికి మేలు కలిగేటట్టు చేయాలి అని ఆగమ పరిరక్షణ సమితి శ్వాస్ అనే పేరుతో ప్రారంభించారు.

ఆలయాలు సమాజానికి చక్కటి సంస్కారం కలిగించేటటువంటి స్థానం. దానిలో స్నేహం, త్యాగం, బుద్ధి, అందరితో కలిసి ఉండేటటువంటి ఐక్యత, సమత ఇలాంటివి ఎన్నో మంచి గుణాలు అందరం కలిసి ఆలయాల్లో ఒకచోట చేరి పంచుకో గలుగుతాము. ఆలయానికి వెళ్ళేటప్పుడు భగవంతుడు, భక్తి తప్ప ఏదీ గుర్తుండదు.

"యద్భావం తద్భవతి" అన్నట్టుగా కోరికలు కోరేవారు కనపడ్డ వారంతా కోరికను కోరుకోవడం కోసమే వచ్చారు అన్నట్టుగా కనపడతారు. భక్తితో వచ్చిన వారికి వచ్చిన వాళ్లంతా భక్తులుగా కనబడతారు.

ఆలయాలు మనకు సంస్కారాన్ని నేర్పుతాయి. సమాజాన్ని ఒక్కటిగా నిలబెడతాయి. ఆలయ వ్యవస్థ ఈనాటిది కాదు అనాదిగా వస్తుంది. కృతయుగం నుంచి ఉంది. అప్పుడు ఏకాయన వేదం అని, వేదంలో భాగం మూల వేదమని అది మనకు ఆలయ వ్యవస్థలో భగవదారాధనగా ఉండేది అని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ద్వాపరయుగంలో భగవదారాధనగా, క్రియా యోగంగా, శాశ్వత మతంగా లోకంలో మళ్ళీ వేదంలో ఉండే మూల భాగమే పర్యవసిస్తుంది అని నా అభిప్రాయం. ఆగమాలు ప్రధానంగా సంహితలు రూపంలో ఉంటాయి. శ్రీవైష్ణవ సాంప్రదాయంలో పాంచరాత్రం, వైఖానసం అని రెండు ప్రసిద్ధంగా ఉన్నాయి. మన ఆలయాల్లో రెండు సిద్ధాంతాలలో ఏదో ఒకదానితో భగవంతుని ఆరాధన సాగుతూ ఉంటుంది. ఈ ఆగమంలో ఉండే శాస్త్రము మోక్షప్రధాయక ఫలమే లోకంలో పర్యవసిస్తుంది అని పెద్దలు, మహానుభావులు దీని గురించి వివరిస్తూ ఉంటారు.

అలాంటి ఆగమాలను మళ్లీ సమాజంలో ఉనికిని కాపాడాలని, వాటివల్ల భగవదారాధన సరైన దిశగా సాగాలని, తాము నేర్చుకున్న ఆగమము, వేదములు అభ్యసిస్తూ సమాజానికి ఒక ఆసక్తి అవగాహన పెంచాలని శ్వాస్ రూపొందించబడింది. ఈ నాటికి మూడు రోజులుగా వార్షికోత్సవం సాగుతోంది. ఆగమాలను, వేదాలను, పురాణాల సారాన్ని అందరికీ పంచాలని ఉభయ వేదాంత సభలు జరుపుకుంటున్నాము. నిజానికి సహస్రాబ్ది కార్యక్రమము జరుగుతున్న సమయంలో దీనిని "రామానుజ సిద్ధాంత సభ" అని కూడా పిలవచ్చు అని నా అభిప్రాయం. శాస్త్రములు, శాస్త్రానికి ప్రోద్బలంగా ఉండే ఇతిహాస పురాణములు వాటికి సంబంధించినవన్నీ రామానుజులవారు లోకానికి స్పష్టం చేశారు. అవన్నీ కూడా పెద్దల ద్వారా వినగలిగేటటువంటి అవకాశాన్ని మనకి ఈ సభ ద్వారా చిన్న జీయర్ స్వామి వారు ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతుంది. అందుకు ఎంతో ఆనందంగా ఉంది అని ప్రవచించారు.








# శ్వాస్ ఉత్సాహానికి వర్ధతాం అభివర్ధతాం

ప్రతిగ్రహంలోనే కాదు సమర్పణలో కూడా ముందు ఉంటాము అని మన పెద్దలు, స్వాములు అందరూ కూడా నిరూపణ చేస్తూ కైంకర్య పరాయణులుగా తమను తాము అభివృద్ధి చేసుకుంటున్నందుకు మాకు చాలా ఆనందంగా ఉంది అంటూ మూడవ రోజు ఉదయం కార్యక్రమాలు ప్రారంభిస్తూ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారు మాట్లాడుతూ వైదికమైన ఈ భాగంలో ఉండే వ్యక్తులు వైదిక మే జీవనంగా కలిగిన వ్యక్తులు తమకు ఆ వైదిక మార్గాన్ని చూపించి నటువంటి ఆచార్యుల విషయంలో, పరమాచార్యుల విషయంలో ఎంత శ్రద్ధ కలిగి ఉండాలి. అలాంటి మహానుభావుల యొక్క సేవగా మనము నేర్చుకున్న వైదిక విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికో, పంచుకోవడానికో చేయవలసిన కృషి ఎంత ఉండాలి. ఇది మాకు ఆత్మావలోకనం చేసుకునే విధంగా చేసింది. మన శ్వాస్ లో వీరంతా యువకులు. యువకులు అంటే వారికి పిల్లలు ఉన్నారు. పిల్లలకు పిల్లలు ఉన్నారు కానీ యువకులే. మానసికంగా యువకులు, శారీరకంగా కూడా యువకులు. వీరంతా తమ సంప్రదాయానికి ధర్మానికి కట్టుబడి ఉండి మనమందరము కలిసి ఏదైనా చేయాలి. సాధారణంగా సభలు అనగానే పెద్దలు ఎవరో పది మందిని కలిసి కూర్చొని వారికి కేటాయించిన విషయాలను మాత్రమే తెలియజేసి వెళుతూ ఉండడం అనేది సాంప్రదాయంగా వస్తుంది. జరుగుతుంది ఇంత వరకు కూడా. కానీ మన శ్వాస్ ఏర్పడ్డ తరువాత ఆ స్థితికి ఒక యవ్వనాన్ని కలిగించారు.

**శ్వాస్ బృందానికి ఉండే ఉత్సాహానికి వర్ధతాం అభివర్ధతాం అని శ్రీమత్ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు వార్షికోత్సవాలు వేడుకలలో మంగళాశాసనం చేశారు. ఉభయవేదాంత సభ, శ్వాస్ వార్షికోత్సవాలు కలిసి సాగుతున్నాయి, ఇవి వేరు, వేరు కాదు. ధర్మప్రచారానికి వారు చేస్తున్న కైంకర్య నిష్ఠను కొనియాడుతూ పరోక్షంగా స్వామివారు ఆనందాన్ని మంగళాశాసనం రూపంలో వ్యక్తంచేశారు. యువతకు పెద్దల తోడ్పాటు శ్రేయోదాయకము. శ్వాస్ సభ్యులకు మరింత ఉత్సాహం కలిగించేలా, సభకు విచ్చేసినవారికి స్ఫూర్తి కలిగించేలా, సందేశం ఇచ్చేలా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ప్రవచనం ప్రవాహంలా సాగింది.**

అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని మనం చేసుకుంటాము, మనకుండే కృతజ్ఞతని మన పరిధిలో మనం ఆవిష్కరించికొందాం అని మంచి ఉత్సాహంతో ఎక్కడికక్కడ మంచి యువత ఉందో వారందరినీ సమన్వయం చేసుకుంటూ, వారందరితో కలిసి మన ధర్మాన్ని, మన సాంప్రదాయాన్ని అందరం తెలుసుకోవాలి. మనతో పాటు మన లాంటి వాళ్ళందరికీ కూడా ప్రేమ, శ్రద్ధ ఉండే విధంగా చేయాలి అనే ఒక సంకల్పాన్ని తీసుకుని పెద్దల యొక్క మార్గం ఎప్పుడూ శ్రేయోదాయకము. అందుచేత వారి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని జరపాలని రంగరామానుజాచార్య స్వామి మార్గదర్శనాన్ని తీసుకొని, పెద్దల సూచనలు తీసుకుని ఈ ఉభయ వేదాంత సభను ఆరంభం చేశారు. ఇది అంతా కూడా ఈ యువకులే చేశారు. రెండు రోజుల నుండి శ్రద్ధగా చేస్తున్నారు. చాలా బాగా జరుగుతుంది. ఈ రెండు రోజుల్లో ఎన్నో మంచి విషయాలు కల్పించింది శ్వాస్. మేము వారందరికీ మంగళాశాసనం చేస్తున్నాము. వారి బృందానికి ఉండే ఉత్సాహానికి వర్ధతాం అభివర్ధతాం అని మంగళాశాసనం చేస్తున్నాం. ఈ ధార్మిక, సాంప్రదాయ పద్ధతిలో ముందుకు సాగడానికి ఇది ఒక వేదికగా ఇది మరింత ముందుకు సాగాలి అనే కోరిక ఎంతో మంచిది. ఇది అంతా వ్యాపించాలని మంగళాశాసనము. చేస్తున్నాం ఉభయవేదాంత సభ, శ్వాస్ వార్షికోత్సవాలు కలిసి సాగుతున్నాయి. అది వేరు ఇది వేరు కాదు. అందరూ శ్రద్ధగా ఈ కార్యక్రమాలను శ్రవణంచేసి దశగుణితం చేస్తారని ఆశిస్తున్నాను.

*



సుప్రీంకోర్టు అడ్వకేట్ ఆర్ చంద్రశేఖర్ రెడ్డి గారికి
జీయర్ స్వామివారు మంగళాశాసనాలు




శ్వాస్ సభ్యుల వార్షిక కరపత్రం ఆవిష్కరణ

వైభవంగా మూడురోజులు జరిగిన శ్వాస్ ప్రథమ వార్షికోత్సవం పండుగగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వారితో శ్వాస్ సభ కలకలలాడింది. గోష్ఠిలో ముగ్గురు జీయర్ స్వాములు మంగళాశాసనాలు అనుగ్రహిస్తూ ప్రవచనాలను అందించడంతో, వాటిని వినే అదృష్టం కలిగినందుకు వార్షికోత్సవ సభకు విచ్చేసిన వారు ఆనందపరవశులయ్యారు. గోష్ఠిలో ప్రముఖులు వివిధ రంగాలలో సేవలు అందించిన కార్యకర్తలకు సమావేశంలో పాల్గొన్న ప్రముఖులకు జీయర్ స్వాముల చేతుల మీదుగా మంగళాశాసన పూర్వక సన్మానాలు జరిగాయి. సభ అధ్యక్షులు శ్రీమాన్ సముద్రాల వేంకట రంగ రామానుజాచార్య స్వామి వారు, శ్రీశ్రీశ్రీ అహోబిల జీయర్ స్వామి వారు శ్వాస్ సభ్యులను ప్రశంసించి అభినందించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన వారికి జీయర్ స్వాములు మంగళా శాసనాలు అనుగ్రహించారు.



ప్రముఖ క్రిమినల్ లాయర్ పోట్ల మాధవరావుగారికి జీయర్ స్వామివారు మంగళాశాసనాలు



ప్రముఖ సామాజిక ఆధ్యాత్మిక వేత్త బి ఎస్ కె ఆర్ ఐయ్యంగార్ జీయర్ స్వామివారు మంగళాశాసనాలు



మున్సిపల్ కమిషనర్ వంగీపురం ప్రశాంతిగారి కుటుంబ సభ్యులకు జీయర్ స్వామివారు మంగళాశాసనాలు



వేణు స్వామి వారిని సన్మానిస్తున్న శ్వాస్ బృందం



జీయర్ స్వామివారి మంగళాశాసనాలు అందుకుంటున్న సిద్దిపేట రంగాచార్య



జీయర్ స్వామివారి మంగళాశాసనాలు అందుకుంటున్న మంగళగిరి యాదగిరి స్వామి






శ్వాస్ వెబ్ పేజీని ప్రారంభిస్తున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు




శ్వాస్ ప్రథన వార్షికోత్సవ లోగో ఆవిష్కరిస్తున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారు



శ్వాస్ సభ్యుల కుటుంబాలకు మంగళాశాసనాలు అనుగ్రహిస్తున్న జీయర్ స్వామి




వేడుకల సందర్భంగా శ్వాస్ కమిటీ సభ్యులతో జీయర్ స్వాములు



వేడుకల సందర్భంగా ప్రసంగించిన ప్రముఖులు వరుసగా రఘు ఎన్ చార్యులు (విశాంత ఐఆర్ఎస్ అధికారి), పి.కె.శ్రీధర్, బి.ఎన్.చార్యులు, మాడభూషణి శ్రీధర్



వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పెద్దలతో శ్వాస్ బృందం



# అంతా జగదాచార్యుల కృప



**" శ్రీవైష్ణవ పరిరక్షణమే ...... శ్వాసగా**
**తదీయ ఆగమ సురక్షణమే ... శ్వాసగా**
**తత్సంప్రదాయ సంరక్షణమే ...... శ్వాసగా ఆవిర్భవించిన**
**శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి (శ్వాస్) అధ్యక్షులు మంగళగిరి యాదగిరి స్వామి, ప్రధాన కార్యదర్శి పీతాంబరం వేంకట కిషోర్**

శ్రీరాముల వారు ఒక గడ్డపోచను తీసుకుని ప్రయోగిస్తే అది బ్రహ్మాస్త్రంలా పనిచేసింది. అలాగే శ్వాస్ కూడా పనిచేస్తోంది అనడానికి ఇటీవల శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారి మంగళా శాసనాలతో శ్రీ శ్రీ శ్రీ అహోబిల రామానుజ జీయర్ స్వామివారి మంగళా శాసనాలతో, శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ వారి మంగళాశాసనాలతో నిర్వహించిన వార్షిక సభలు ఒక తార్కాణంగా నిలిచాయని శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి ప్రధాన కార్యదర్శి పీతాంబరం వేంకట కిషోర్ ఆచార్యులు, అధ్యక్షులు మంగళగిరి యాదగిరి స్వామి వెల్లడించారు. అప్పుడే శ్వాస్ ఆవిర్భవించి సంవత్సరం అయిపోయిందా? అని అనిపించింది. జగదాచార్యుల ఎదుట పడితే నోటిలో మాటరాక నిలుచున్న రోజులు ఉన్నాయి. వారు ఏంచెబుతే అది చేద్దామన్న లక్ష్యంతోనే ముందుకు నడిచాము. శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి బుడి బుడి అడుగులు వేస్తున్న సమయంలోనే సమస్యలు తరుముకు వచ్చాయి. వారధి కట్టేముందు సముద్రుడి ముందు శ్రీరాముడు ధనుస్సు ఎక్కుపెట్టి నిలుచున్న విధంగా, ఆంజనేయుడు శ్రీరామ జయ రామ జయ జయ రామ అనే తారక మంత్రంతో విజయం సాధించిన తరహాగానే ఆచార్యుల మంగళా శాసనాలు అనుక్షణం మావెన్నంటే ఉన్నాయి.

సమస్యలు ఏకరువుపెట్టేందుకు, మహజర్లు సమర్పించేందుకు శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవా సమితి (శ్వాస్) వెళ్లిన ప్రతి చోటా స్వామి వారి మంగళాశాసనాలు ముందుండి మమ్ము నడిపించాయి. అనుక్షణం శ్వాస్ బృందం సాధించిన విజయాలను వార్షిక నివేదికలో నివేదించడం జరిగింది. శ్రీశ్రీశ్రీ చిన జీయరు స్వామికి ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎందరో ఏకలవ్య శిష్యులు ఉన్నారు. స్వామి వారి ఆశ్రమం నుంచి వచ్చారు. అని కబురు వారికి చేరితే చాలు. రండీ మీరు కూర్చోండి ఒక్క క్షణంలో పనులు చక్కబెడదాం అంటూ పనులు సజావుగా సాగడానికి తోడ్పడ్డారు. ఇదంతా స్వామి వారి కృపా కటాక్షము, వారి మంగళా శాసనమే.!!

జీయర్ స్వాముల మంగళాశాసనాలతో శ్వాస్ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించాము. కార్యక్రమం బాగా జరిగింది అంటే రామానుజ స్వరూపులగు అపర జగదాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న రామానుజ జీయర్ స్వామి వారి చిరు మందహాసంతో జరిగింది.

జీయర్ స్వాముల అభీష్టానికి అనుగుణంగా శ్రీమాన్ సముద్రాల వేంకట రంగ రామానుజాచార్య స్వామి వారు మార్గదర్శకం చేసి మావెన్నంటి సభలు సక్రమంగా నిర్వహించడానికి తోడ్పడ్డారు.

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ అహోబిల జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి వారు వారి అనుగ్రహ భాషణంతో సభలకు వన్నెతెచ్చారు. వారు ప్రవచించిన పలుకుల అమృతధారను సభకు విచ్చేసిన వారు గ్రోలి తన్మయులయారు.

గద్వాల శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానములో మన అనువంశిక అర్చకులకు సంపూర్ణ సహకారం అందించి, ప్రభుత్వానికి శ్వాస్ తరుపున వినతి పత్రం సమర్పించాము. అలాగే అర్చకులతో పాటుగా గద్వాల్‌లో సభ ఏర్పాటు చేసి సంప్రదాయ ఆగమ మార్పును ఖండిస్తూ విలేకరుల సమావేశం పెట్టడం జరిగింది. తద్వారా సంతాన వేణుగోపాలస్వామి ఆశీసులతో స్వాస్ యొక్క సంప్రదాయ పరిరక్షణ ఆరంభమైంది.

భద్రాచలంలో జరుగుతున్న సంప్రదాయ వివాదంలో మన స్వాములకు సంపూర్ణ మద్దతు ఇచ్చి అసత్య ప్రచారాలకు ధీటుగా 10000 సుదర్శనం పుస్తకాల ప్రతులను ముద్రించి అందరికీ అందజేయడం జరిగింది. సత్య ప్రదర్శనం చేసి భద్రాచలంలో జరిగిన సంప్రదాయ దాడిని విజయవంతం ఎదుర్కొని అధికారికంగా ప్రకటన విడుద చేయించడంలో ప్రధాన భూమిక పోషించింది. మంత్రులు కిషన్ రెడ్డి గారిని, ఇంద్ర కరణ్‌రెడ్డి గారిని వివిధ , కలిసి దేవాలయంలో జరుగుతున్న పరిణామాలు దృష్టిలో ఉంచుకుని, పటిష్ట వ్యవస్థ ఏర్పాటు వంటి విషయాలతో విజ్ఞాపన పత్రాన్ని శ్వాస్ ప్రతినిధిబృందం అందించారు.

సభ్యులు అందరికీ శ్వాస్ తరుపున గుర్తింపు కార్డులు అందచేసే కార్యక్రమం ప్రారంభం అయింది. ప్రతీ వారం శ్రీ సంప్రదాయ వ్యాప్తిలో భాగంగా వివిధ దేవాలయాల్లో గోష్టి నిర్వహిస్తున్న సందర్భాలు ఉన్నాయి. మన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని శ్రీవైష్ణవ సంఘాల పెద్దలను కలుపుకొని, వారి మద్దతుతో మరిన్ని కార్యక్రమాలు ప్రతీ జిల్లాలో ఆచార్యుల సలహామేరకు నిర్వహించాలని శ్వాస్ నిర్ణయించింది. మన శ్రీవైష్ణవ సోదరులు అందరికీ శిక్షణా తరగతులు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అందరికీ అనుకూలమైన సమయం, సిలబస్ వంటి విషయాలలో తుది చర్చలు జరుగుతున్నాయి.

శ్వాస్ వార్షికోత్సవ వేడుకల సావనీరు అందించాలన్న వొద్దిపర్తి రామచంద్రమూర్తి సంకల్పం మా ఆలోచనలకు ఒక రూపం ఇచ్చి స్వామి వారి చరణాల చెంత చేరే అవకాశం కలిగింది.

శ్వాస్ మొదలుపెట్టిన మూడు నెలలలో ఎన్నో సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి, పెద్దల మంగళా శాసనాలు శ్వాస్ బృందం అందుకుంది. ఇది ప్రగతి. దినదినాభివృద్ధికి నిరంతర ప్రణాళిక, దీని వెనుక ముందు ఎందరో పెద్దలు ఉన్నారు. వారందరికీ శ్వాస్ సభ్యుల బృందం తరపున సాష్టాంగ ప్రణామాలు. శ్వాస్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనం ఆదరిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న మన సోదరులు, పెద్దలు శ్వాస్‌ని ప్రోత్సహిస్తూ, సభ్యులని సన్మానించటం చాలా విశేషం.

*

# ఆచార్య సేవలో....

ఆచార్య సేవకు మే అనునిత్యం సిద్ధం అంటూ శ్వాస్ సభ్యులు అకుంఠిత దీక్ష తీసుకున్నారు. మే రామానుజుల సైనికులం అంటూ శ్వాస్ సభా వేదికలో స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణకు కార్యకర్తల అవసరం ఎంత ఉందో వారిని సక్రమమైన మార్గ నిర్దేశనం చేయడానికి నాయకత్వం కావాలి. ఆచార్యుల మంగళా శాసనాలతో కార్యకర్తలలో కొందరిని శ్వాస్ నాయకత్వం ఎంపిక చేసింది. ఆ కమిటీల వివరాలు మీ కోసం ముందుంచాం. నాయకత్వంలో ఎవరున్నా మన మంతా రామానుజ సైనికులం జగదాచార్యుల సేవకు సిద్ధమైన వారము అని కేంద్రకమిటీ స్పష్టం చేస్తోంది.

జై శ్రీమన్నారాయణ

**ఆళ్వార్ కమిటీ(కోర్ కమిటీ)**

మంగళగిరి యాదగిరిస్వామి
పీతాంబరం వేంకటకిషోర్
కందాళ వరదాచార్యులు
సౌమిత్రి శ్రీధరాచార్యులు
పొడిచేటి రామకృష్ణమాచార్యులు
ముడుంబై శేషగిరిఆచార్య
శృంగారం ఆచార్యఆత్రేయ
కొండపాక ప్రదీప్ కుమార్
కొదుమగుళ్ళ వంశీకుమార్
గోవర్ధనగిరి నరసింహాచార్యులు
గోవర్ధనం వెంకటరమణాచార్యులు
దెబ్బెట శ్రీనివాసాచార్యులు

**వశిష్ఠ కమిటీ(ఆగమ కమిటీ)**

కోటి శ్రీమన్నారాయణాచార్యులు
కలకుంట్ల వరప్రసాద్లోచార్యులు
ఎస్.టి.పి. అనిల్కుమారాచార్య
చక్రవర్తుల సుధన్వాచార్య

**వేదాంతదేశిక కమిటి (సంప్రదాయ కమిటీ)**

గొడవ స్కమారఅప్పలాచార్యస్వామి
గోవర్ధనం రంగనాథాచార్య
మాడభూషి కృష్ణకిరణ్ కిడాంబి
నరసింహదేశికన్

**పాంచజన్య కమిటీ (ప్రచారం)**

నల్లానిచక్రవర్తుల
శ్రీనివాసాచార్యులు
ఆచ్చి రామకృష్ణమాచార్య
ఎస్ టి పి రఘునాథ్
ముడుంబై విజయకుమార్ఆచార్య

**విష్వక్సేన కమిటీ(క్రమశిక్షణ)**

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారితో పాటుగా ఉపాధ్యక్షులు వీరితో పాటుగా జిల్లా సమన్వయ ప్రతినిధులనియామకం చేస్తున్నట్లు ప్రకటించారు. కొన్ని జిల్లాలకు పేర్లను ప్రకటించారు.





శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీమాన్ శృంగారం తిరువెంగళాచార్యులు గారికి సన్మానిస్తున్న జీయర్ స్వామి. పక్క చిత్రం చక్రవర్తుల అనంత పద్మనాభ రామానుజం గారిని ప్రముఖ హైకోర్టు అడ్వకేట్కు మంగళాశానాలు అనుగ్రహిస్తున్న దృశ్యం





జీయర్ స్వామి మంగళాశానాలు అందుకుంటున్న కవి శ్రీమాన్ వేల్పూరి కృష్ణమా చార్యులు, వ్యాకరణ పండితులు శ్రీమాన్ కంజర్ల శేషాచార్యుల వారు







తెలంగాణా రాష్ట్ర వైఖానస ఆగమ సలహాదారు శ్రీమాన్ పవన్ కుమారాచార్య స్వామి వారిని, పాంచరాత్ర ఆగమ సలహాదారు స్థలశాయి స్వామి వారిని, జ్యోతిషసలహాదారు శ్రీమాన్ కిష్టమా చార్య సిద్ధాంతి స్వామి వారికి మంగళా శాసనాలు అనుగ్రహిస్తున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు




శ్రీమాన్ డాక్టర్ తిరుమల వంగిపురం శ్రీనివాస్‌కు వారి కుటుంబ సభ్యులకు మంగళాశాసనాలు అనుగ్రహిస్తున్న శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి




జీయర్ స్వామి వారి మంగళాశాసనాలు అందుకుంటున్న శ్రీమాన్ బెల్లంకొండ నరసింహాచార్యులు (బిఎన్ చారి)



ఆగమ గురువులు శ్రీమాన్ ముడుంబై మధుసూదన్ ఆచార్యులు, సముద్రాల శ్రీనివాసాచార్యులు గారిని సన్మానించినప్పటి దృశ్యం



శ్రీవైష్ణవ సమాజానికి అనేక సేవలు అందిస్తున్న అపర యాజ్ఞికులు వంగిపురం సమంతాచార్యులకు జీయర్ స్వామి వారు మంగళాశాసనాలు అనుగ్రహిస్తున్న దృశ్యం



భగవద్గీత మీద అనేక సార్లు అవధానం చేసిన గుడిమెళ్ళ శ్రీరామ స్వరూప్‌కు మంగళాశాసనాలు అనుగ్రహిస్తున్న జీయర్ స్వాములు



సమాచారశాఖ మాజీ కమీషనర్ శ్రీమాన్ మాడభూషి శ్రీధర్‌కు మంగళాశాసనాలు అనుగ్రహిస్తున్న చిన్నజీయర్ స్వామివారు

# శ్రీసన్నిధానం

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి
వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో

## "శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహం" ఉత్సవాలలో

**108** దివ్య దేశముల ప్రతిష్ట
**1035** కుండాలతో శ్రీ లక్ష్మీనారాయణ మహాక్రతువు
ఫిబ్రవరి **02** నుండి **14' 2022** వరకు **12**రోజులు

ఇందులో మనమందరం భాగస్వాములై మనవంతు సహకారం
కైంకర్యం/అందిద్దాం

**దేశీగోవు పెరుగు చిలికి వెన్న కాచిన నేయి మాత్రమే హోమానికి వాడతారు. సేకరిస్తున్న ఆ వైదికమైన నేతినే తీసుకొని సమర్పించవచ్చు. కిలో ఒక్కోక్కటి 2000/-. ఎవరు ఎన్ని కిలోలైన సమర్పించవచ్చు.**




| | | |
|---|---|---|
| A/c Name | : | Sri Ramanuja Sahasrabdi Samaroham |
| Branch | : | Shamshabad |
| Bank | : | Axis Bank (Savings Bank) |
| A/c No. | : | 9210 1001 8558 776 |
| IFSC Code | : | UTIB0000867 |

SCAN AND PAY

ముఖ్య గమనిక :
QR కోడ్ ద్వారా మీరు ధనము చెల్లించిన వెంటనే, మీ ఫోన్ నెం., పేరు, చిరునామా, ఎంత పంపినది, తేదీతోపాటు, మీ పాన్ నెంబరు, మొదలగు వివరములు
sriramanujasahasrabdi2017@gmail.com
ఈ మేయిల్‌కు గాని 7330754646నకు వాట్సాప్ ద్వారా గాని, తప్పకుండా పంపవలెను.



శ్రీమాన్ సముద్రాల వేంకట రంగ రామానుజాచార్య స్వామి వారికి శ్వాస్ (శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి) తరపున సన్మానిస్తున్న మంగళగిరి యాదగిరి స్వామి (శ్వాస్) అధ్యక్షులు, వారి కుటుంబ సభ్యులు



శ్వాస్ (శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి) వార్షికోత్సవంలో.....

ఎందరెందరో భాగవతోత్తములకు శ్వాస్ వార్షిక వేడుకల సందర్భంగా జీయర్‌స్వాముల మంగళాశాసనాలు అందాయి.
ఎంతభాగ్యము చేసుకున్నామో...
అనిపుతి శ్వాస్ సభ్యుని మదిలో చిన్న స్పందన. ఆచార్య సన్నిధిలో పరమ భాగవతోత్తములు గోష్ఠికి విచ్చేసిన వేళ..!! ఆ దివ్యానుభూతిని గుండెలో పదిలంచేసుకుని సంఘటితంగా రామానుజ సైనికుల్లా... సంప్రదాయ రక్షకుల్లా... ఆచార్య సేవలో తరిద్దాం అనిగొంతెత్తి చాటిన వేళ...
ఆ అనుభూతి అనిర్వచనీయం!!





శ్వాస్ (శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి) వార్షికోత్సవంలో వేల్పూరి కృష్ణమా చార్య వారికి, సంస్కృత సలహాదారులు శ్రీమాన్ దరూరి రామానుజాచార్యులు, మంగళాశాసనాలు అనుగ్రహిస్తున్న జీయర్ స్వామివారు




వార్షికోత్సవ కార్యక్రమాల్లో శ్వాస్‌పై అద్భుతమైన గీతాన్ని రచించి, సంగీతాన్ని జోడించి ఆలపించిన శ్రీమాన్ మరింగంటి యుగంధరాచార్యులు, సంగీత దంపతులు, తనయులు దేవనాథాచార్యులు, లక్ష్మీ ఆమోదిత



గీతాన్ని స్వరకల్పన చేసి పాడటంతోపాటు పండిత సత్కారాలకు ఆర్థిక సహకారం అందించిన శ్రీమాన్ యుగంధర్ స్వామి కుటుంబ సభ్యులకు శ్వాస్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు



# తొలి అడుగులతో శ్వాస్ ప్రగతి

అప్పుడే శ్వాస్ ఆవిర్భవించి సంవత్సరం గడిచింది. శ్వాస్ మొదటి పుట్టినరోజు వేడుకలు ముచ్చింతల్ శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి ఆశ్రమంలో జరిగాయి. బుడిబుడి అడుగులు వేస్తున్న శ్వాస్‌ను ప్రగతి పథంలోకి దూసుకు వెళ్లేలా శ్రీ ఉ.వే శ్రీమాన్ గుదిమెళ్ల మురళీకృష్ణమాచార్యులు గారి మార్గదర్శకత్వంలో కదిలింది. వెనుతిరిగి చూస్తే శ్వాస్ చేసిన కృషిని అందరి ముందు కార్యదర్శిగా నివేదిక ఉంచే బాధ్యతగా ఉంది. నాలుగు మాటలలో జరిగిన సంగతులు మీ ముందు ఉంచాను. ఆచార్య నిష్ఠతో అకుంఠిత దీక్షతో శ్వాస్ కదిలింది అని సవినయంగా మనవిచేస్తున్నానని శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి (శ్వాస్) ప్రధాన కార్యదర్శి పీతాంబరం వేంకట కిషోర్ వెల్లడించారు. ఆవిర్భావం నుంచి వార్షికోత్సవం దాకా నెలల వారీగా నివేదిక మీ ముందుంచాలన్నదే నా ప్రయత్నమని పీతాంబరం వేంకట కిషోర్ సవినయంగా వెల్లడించారు. భవిష్యత్ కార్యాచరణ ఆచార్య నిష్ఠతో నడుచుకుంటామని తెలిపారు.



## కార్యదర్శి నివేదిక

ఆవిర్భావం

**అక్టోబర్ 2020**

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో, శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామివారి కరకమలములచే, శ్రీ ఉ.వే శ్రీమాన్ గుదిమెళ్ల మురళీ కృష్ణమాచార్యులు గారి మార్గ దర్శకత్వంలో శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి (శ్వాస్) ఆవిర్భావం జరిగింది.

**డిసెంబర్ 2020**

భద్రాచలంలో రామనారాయణ స్వామివారి అనుగ్రహంతో, శ్రీపాంచరాత్ర ఆగమము మీద, శ్రీసంప్రదాయం మీద, పూర్వాచార్యుల మీద, ప్రస్తుత ఆచార్యులపైన, అర్చక / వైదిక సిబ్బంది మీద జరుగుతున్న సంప్రదాయ దాడిని ఖండిస్తూ, అందరికి మంచి దర్శనం కలగాలని " సుదర్శనం – అనే ఖండన పుస్తకం" ప్రచురించి పండితులకు, అనేక దేవాలయాల ప్రధాన అర్చకులకు, పెద్దలకు, భక్తులకు అందచేయటం జరిగింది. భద్రాచలంలో భగవద్ రామానుజ శోభాయాత్ర, భద్రగిరి ప్రదక్షిణము, ప్రత్యేక పూజలు జరిపించి, చతుర్భుజ శ్రీసీతారామచంద్ర మహాప్రభువుల దివ్య ఆశీస్సులతో అనేక సాంప్రదాయ కార్యక్రమాలకు శ్రీకారం చేసాము.

**జనవరి 2021**

గద్వాల శ్రీసంతాన వేణుగోపాలస్వామి వారి సన్నిధిలో, మన అనువంశిక అర్చకులకు బాసటగా నిలిచి, ఆగమ సంకరం కాకుండా, సంప్రదాయ మార్పు జరుగకుండా ఒకరోజు దీక్ష, భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసాము. ప్రభుత్వ అధికారులకు, ఆలయ అధికారులకు అనేక లేఖలు అందించటం జరిగింది. సంతాన వేణుగోపాలస్వామి వారి అనుగ్రహంతో, మనం చేపట్టిన అనేక కార్యక్రమాల వలన సంప్రదాయ / ఆగమ మార్పు జరగకుండా నిరోధించకలిగాం.

**ఫిబ్రవరి 2021**

వరంగల్ గీతాభవనంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు జరిగింది. సభకు శ్రీశ్రీశ్రీ త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామివారు, ఉభయ వేదాంత పండితులు, స్థానికంగా ఉన్న శ్రీవైష్ణవ సంఘాల ప్రతినిధులు, ఖమ్మం జిల్లా శ్రీవైష్ణవ సంఘం ప్రతినిధులు, శ్వాస్ రాష్ట్ర ప్రతినిధులు, భగవద్ బంధువులు., ఇలా అనేకమంది పాల్గొన్నారు. సభలో జీయర్ స్వామివారు మాట్లాడుతూ, శ్రీసంప్రదాయ పరిరక్షణకు మరియు వ్యాప్తికి, ఉభయ తెలుగురాష్ట్రాల్లో ఉన్న శ్రీవైష్ణవులని సంఘటితం చేయటానికి, మన శ్వాస్ – ఒక శ్వాస (జీవనాడి వ్యవస్థ) లాగ పనిచేయాలని ఆదేశించారు.

**మార్చి 2021**

ఇందూరు జిల్లా ఆర్మూర్ లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు జరిగింది. సభకు శ్రీశ్రీశ్రీ త్రిదండి అహోబల రామానుజ జీయర్ స్వామివారు, ఉభయ వేదాంత పండితులు, స్థానికంగా ఉన్న శ్రీవైష్ణవ సంఘాల ప్రతినిధులు, శ్వాస్ రాష్ట్ర ప్రతినిధులు, భగవద్ బంధువులు., ఇలా అనేకమంది పాల్గొన్నారు. సభలో జీయర్ స్వామివారు మాట్లాడుతూ, శ్వాస్ ద్వారా అనేక సంప్రదాయ కార్యక్రమాలు జరగాలని, రాబోయే శ్రీరామానుజ సహస్రాబ్ది సమారోహం

ఉత్సవాలకు అవసరమైన వైదిక శిక్షణ అందించటానికి అవసరమైన శిక్షణ అందించవలసిందిగా ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాల పరిరక్షణకు, దేవాలయ వ్యవస్థ పటిష్ట పరచటానికి అవసరమైన అన్ని రకాల సూచనలతో ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు అనేక ప్రతిపాదనలు అందించాము.

**ఆచార్య అభయం, వైభవేష్టి**

కరోనా మహమ్మారితో ఇబ్బందిపడుతూ, ఆత్మీయులను కోల్పోయి అంత్యేష్టి జరిపించలేని స్థితిలో ఉన్నవారికి, మానసిక స్థైర్యం, ధైర్యం అందించటానికి, చిన్న జీయర్ స్వామి వారి ఆజ్ఞానుసారం, వికాస తరంగిణి వారి సౌజన్యంతో, దిల్‌షుక్‌నగర్, జెట్ వేంకటనిలయంలో 5 రోజుల పాటుగా శ్రీపాంచరాత్ర ఆగమానుసారం, ఆచార్య అభయంగా వైభవేష్టి కార్యక్రమం జరిపించాము. 5 రోజుల్లో సుమారుగా 1500 మంది మరణించినవారికి విష్ణు సాయుజ్యం ప్రాప్తించాలని గోత్రనామాలతో కర్మకాండలు నిర్వహించి, సుమారుగా 100 మంది శ్రీవైష్ణవ స్వాములకు భాగవత తడియారాధన ఏర్పాటుచేసి దీక్షా వస్త్రాలు అందచేశాము.

**శ్వాస్ చేయూత**

ఆచార్య వాత్సల్యం, నిత్యావసర సరుకుల పంపిణీ / స్వయంపాకం అందచేయటం కరోనా వలన చిన్న దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు, వంట స్వాములకు / అమ్మగార్లకు, చిన్న ఉద్యోగస్తులకు చేయూత అందించటానికి, శ్రీమాన్ ముడుంబై వంశీ గారి సహకారంతో, వికాస తరంగిణి వారి సౌజన్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 450 కుటుంబాలకి నిత్యావసర సరుకులు అందచేయటం జరిగింది. సరుకులు అందుకున్న బంధువులు చాలా సంతోషము వ్యక్తంచేశారు.

**ఆచార్య సేవకై అంకిత భావం**

శ్రీరామానుజ సహస్రాబ్ది సమారోహం రాబోయే ఫిబ్రవరిలో (2-14 తేదీల్లో) జరగబోయే అనేక కార్యక్రమాలను, ప్రాముఖ్యతను విశేషంగా ప్రచారం చేయటానికి, అనేక భాషల్లో కరపత్రాలని తయారుచేసి దేశ వ్యాప్తంగా, వివిధ సామాజిక మాధ్యమాలద్వారా అందరికి అందించటం జరిగింది.

**శ్రీవైష్ణవ సర్వేక్షణ**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మన శ్రీవైష్ణవ కుటుంబాల సమగ్ర వివరాల సేకరణకు సర్వే చేయటం ప్రారంభించి, అవసరమైన సేవలు (ముఖ్యంగా వివాహ సంబంధాలు, ఆరోగ్య రక్షణ భీమా వంటివి) అందించటానికి కావాల్సిన కార్యాచరణ జరుగుతుంది. ఇప్పటికి సుమారు 10,000 మంది వివరాలు అందినవి. మిగతావారు కూడా ఈ సర్వేలో పాల్గొని వివరాలు అందించవలసిందిగా ప్రార్థన.

**శ్రీసంప్రదాయ శిక్షణ**

శ్రీసంప్రదాయ శిక్షణ పూర్తి ఉచితంగా ఉద్యోగస్తులకు, మహిళలకు, పిల్లలకు, సాంప్రదాయ విద్యను అభ్యసించాలని ఆసక్తి ఉన్నవారందరికి అంతర్జాల మాధ్యమం ద్వారా శ్వాస్ - శ్రీసంప్రదాయ శిక్షణ అందిస్తున్నాము. ప్రతీవారం లబ్ధప్రతిష్టులైన పండితులతో ఒకరోజు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము.

**వైభవంగా ప్రథమ వార్షికోత్సవం**

అక్టోబర్ 29,30,31 వ తేదీల్లో శ్వాస్ - ప్రథమ వార్షికోత్సవ ప్రయుక్త ఉభయ వేదాంత సభలు, ముచ్చింతల్ జీయర్ స్వామివారి అత్యంత వైభవముగా జరిగాయి. సభలకు మహా మహోపాధ్యాయ శ్రీ ఉ.వే శ్రీమాన్ సముద్రాల రంగ రామానుజాచార్య స్వామి వారు అధ్యక్షులుగా వ్యవహరించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలనించి 10 మంది లబ్ధప్రతిష్టులైన ఉభయ వేదాంత పండితులు ప్రవచనాలు అందచేశారు. వార్షికోత్సవ సభల్లో భాగంగా శ్రీవైష్ణవ యువ పండితులను, ఉన్నత స్థానాల్లో సుదీర్ఘమైన సేవలు అందించిన శ్రీవైష్ణవ పెద్దలను, డాక్టర్స్, తెలంగాణా రాష్ట్రం ఆగమ, సంస్కృత, జ్యోతిష సలహామండలి పెద్దలను, న్యాయవాదులను జీయర్ స్వామీ వారి చేతుల మీదుగా సత్కరించుకున్నాము.

**ప్రగతిపథంలో శ్వాస్**

20 మంది యువకులతో మొదలైన శ్వాస్ సంప్రదాయ సేవాసమితి, ఒక సంవత్సర కాలంలో, 1000 మందితో పటిష్టముగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టనుంది. సభ్యులు అందరికి శ్వాస్ ప్రమోషనల్ బాగ్స్, ఐడి కార్డ్స్ అందచేశాము.

**అందరూ రామానుజ సేవకులే..!!**

**పంచయుక్త కమిటీల ఏర్పాటు**

వార్షికోత్సవములో, సభ్యుల కూర్పులో భాగంగా, వ్యక్తిగతమైన వ్యవస్థాగత / వర్కింగ్ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి వంటి పదవులకు అంత ప్రాముఖ్యత కల్పించకుండా, అందరూ ఒకటిగా రామానుజ సైనికుల్లాగా సేవ చేయటానికి శ్వాస్ - పంచయుక్త కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి.

వరుసగా అవి:

1) ఆళ్వార్ కోర్ కమిటీ
2) వశిష్ఠ కమిటీ (ఆగమ మండలి)
3) వేదాంత దేశిక కమిటీ (సంప్రదాయ మండలి)
4) పాంచజన్య కమిటీ ప్రచార విభాగం)
5) విశ్వక్సేన కమిటీ (క్రమశిక్షణ మండలి)

పై కమిటీలు, మండలులకు అనుబంధగా పెద్దలను కలుపుకొని బ్రహస్పతుల కమిటీ (గౌరవ అధ్యక్షులు, గౌరవ సలహాదారులు, ఆగమ సలహాదారులు), శ్వాస్ - న్యాయవాణి (న్యాయ సలహాదారులు) ఏర్పాటు చేసుకున్నాము. ప్రతీ జిల్లాకు శ్వాస్ - జిల్లా సమన్వయ ప్రతినిధులు విభాగం, శ్వాస్ - ఎన్ ఆర్ఐ విభాగం ప్రారంభం అయ్యాయి. అతి త్వరలోనే శ్వాస్ - గోదా గోష్ఠి (మహిళా విభాగం), శ్వాస్ - రామానుజ సేవా సమాఖ్య (సంప్రదాయ బంధువుల విభాగం) ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీవైష్ణవ బంధువులు అందరినీ శ్వాస్ సభ్యులుగా చేరవలసిందిగా మనవి చేయడం జరిగింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శ్రీవైష్ణవ బంధువులు అందరినీ శ్వాస్ సభ్యులుగా చేరవలసిందిగా మనవి. ప్రతి జిల్లాకి వాట్సాప్ సమూహాలు ఏర్పాటు చేయబడ్డాయి. మెంబర్షిప్ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ / 9502777196 (గిరిస్వామి) / 6304062846 (వెంకట కిషోర్ స్వామి) / 73299 26266 (వైకుంఠపురం వరద స్వామి) / 94403 28807 (నాగోల్, వాసు స్వామి)

**ధన్యవాదములు**

గత సంవత్సర కాలంగా మమ్ములను అన్నివిధాల ప్రోత్సహిస్తున్న పెద్దలకు అందరికి దాసోహ పూర్వక ధన్యవాదములు తెలియచేస్తున్నాము. ముఖ్యంగా

శ్రీమాన్ గట్టు అరుంధతి రంగాచార్యులు గారు విజయలక్ష్మి టెంపుల్ (ఇఎస్ఐ టెంపుల్),
శ్రీమాన్ బెల్లంకొండ నరసింహాచార్యులు గారు (బిఎన్ చారిగారు ఎల్ఐసి) నల్లకుంట,
శ్రీమాన్ గట్టు వేణుగోపాలాచార్యులు గారు, నారాయణాస్త్రం, యుఎస్ఎ,
శ్రీమాన్ ముడుంబై వంశీ గారు, భాగ్యనగరం,
శ్రీమాన్ గోవర్ధనం ప్రవీణ్ కుమారాచార్యులు గారు, రామానుజ యాజ్ఞికపీఠం, భాగ్యనగరం,
శ్రీమాన్ మద్దాల హరికృష్ణ స్వామి, యుఎస్ఎ,
శ్రీమాన్ మరింగంటి యుగంధర్ స్వామి యుఎస్ఎ,
శ్రీమాన్ గొట్టుముక్కల నరసింహాచార్యులు గారు (నాని), కెనడా,
అన్ని శ్రీవైష్ణవ సంఘాల ప్రతినిధులు, పెద్దలు..
ఇంకా ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు

- పీతాంబరం వేంకట కిషోర్

**శ్రీవైష్ణవ ఆగమ సంప్రదాయ సేవాసమితి (శ్వాస్) ప్రధాన కార్యదర్శి**